

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక


22ND ANNIVERSARY 2004-2026

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఆదివారం 16-08-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 129 రూ॥ 6.00










• హైడ్రా కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన ప్రతినిధులు

## హైడ్రా తరహా సంస్థ కావాలని జిల్లాలో

# పెరుగుతున్న డిమాండ్

• కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో యదేచ్ఛగా ఆక్రమణలు




- ఇప్పటివరకు స్పందించని ప్రభుత్వం
- ఆక్రమణలను అడ్డుకోవడానికి ప్రస్తుత చట్టాలు చాలు
- న్యాయ వ్యవస్థలో లసుగులే మాఫియాకు శ్రీరామరక్ష
- ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలతో భూముల ఆక్రమణ
- అక్రమ వెంచర్లతో దెబ్బతింటున్న సహజనీటివనరులు
- పెరుగుతున్న పట్టణీకరణతో పాటు, విస్తరిస్తున్న ల్యాండ్ మాఫియా
- ఉక్కుపాదంతో అణచకపోతే, పర్యావరణానికి నష్టం











**హైదరాబాద్, నేటిధాత్రి:**

హైదరాబాద్‌లో హైడ్రా సాధించిన విజయాల స్ఫూర్తితో కరీంనగర్, జమ్మికుంట, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ వంటి జిల్లాలలో కూడా భూకబ్జాలు, చెరువుల ఆక్రమణలను అరికట్టడానికి హైడ్రా లాంటి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని లేదా దాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ప్రజలు, ప్రజాసంఘాల నుంచి తీవ్ర డిమాండ్ వ్యక్తమవుతోంది. కరీంనగర్ నగరంలో ఎఫ్‌టిఎల్ మరియు బఫర్ జోన్ పరిధిలో ఏకంగా ప్రభుత్వ కలెక్టరేట్ భవనం, అంబేద్కర్ స్టేడియం, బిఎస్ఎన్ఎల్, ఐటీ, ఎల్ఐసి కార్యాలయాలు చెరువుల మధ్యలో నిర్మితమయ్యాయనే వాదనలు తెరపైకి వచ్చాయి. జిల్లాల్లో హైడ్రా లాంటి సంస్థ వస్తే ముందుగా ప్రభుత్వ కార్యాలయాలనే తొలగించాల్సి వస్తుందనే చర్చ స్థానికంగా జరిగినా, కబ్జాదారులు సామాన్యుల స్థలాలను, కుంటలను ఆ క్రమిస్తుండటంతో జమ్మికుంట తదితర ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వరంగల్ ప్రాంతంలో రికార్డుల తారుమారు, మ్యుటేషన్ అక్రమాలు, లింక్ డాక్యుమెంట్లు లేకుండానే ప్రాపర్టీల రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయనే ఆరోపణలు భూ వివాదాలకు కేంద్ర బిందువుగా మారాయి. స్థానిక ల్యాండ్ మాఫియా సామాన్యుల భూములను, కాలనీలలోని పార్కు స్థలాలను ఆక్రమిస్తుండటంతో కఠిన చర్యలు తీసుకునే యంత్రాంగం కావాలని కోరుతున్నారు. గతంలో భారీ వర్షాలు, వరదల సమయంలో ఖమ్మంలో నాలాలు, చెరువుల ఆక్రమణల వల్ల జరిగిన నష్టం తీవ్ర చర్చనీయాంశమైంది. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మంలో పర్యటించినప్పుడు చెరువుల ఎఫ్‌టిఎల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ కూడా నీటి వనరులను కాపాడటానికి ప్రత్యేక బలగాలు అవసరమని స్థానికులు కోరు తున్నారు. నిజామాబాద్ తదితర జిల్లాల్లో పట్టణీకరణ శరవేగంగా జరుగుతోంది. దీన్ని ఆసరాగాతీసుకొని రియల్ ఎస్టేట్ మాఫియా ప్రభుత్వ స్థలాలు, కాల్వలు, కుంటలను ఆక్రమించి ఇళ్ల స్థ లాలుగా విక్రయిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో హైడ్రా అవినీతిపరులు మరియు భూకబ్జాదారుల చెర నుంచి వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు, చెరువులను కాపాడుతున్న విధంగానే తమ జిల్లాల్లో కూడా అక్రమార్కుల చెరనుంచి భూములకు విముక్తి కలిగించాలని కోరుతున్నారు. రాజకీయ జోక్యం లేకుండా రెవెన్యూ–పోలీస్ శాఖల సమన్వయంతో ఉక్కుపాదం మోపే వ్యవస్థ జిల్లాలకు కూడా వస్తేనే ఆస్తులకు రక్షణ వుంటుందని ప్రజలు భావిస్తున్నారు.

### జమ్మికుంట పరిసర ప్రాంతాల్లో...

కరీంనగర్ జిల్లా, ప్రత్యేకంగా జమ్మికుంట పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో ల్యాండ్ మాఫియా అక్రమాలు, ప్రభుత్వ భూముల కబ్జాలు మితిమీరిపోవడంతో, ఇక్కడ కూడా హైడ్రా తర హా బలమైన ఉక్కుపాదం మోపే వ్యవస్థ కావాలనే డిమాండ్ స్థానికుల నుండి తీవ్రంగా వ్యక్తమ వుతోంది. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారు (సర్వే నెంబర్ 431) వంటికీలక ప్రాంతాల్లో విలువైన ప్రభుత్వ భూములను భూబకాసురులు నిలువునా ఆక్రమిస్తున్నారు. జమ్మికుంట నుండి ఇల్లందకుంట వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉ ండటంతో ఈ స్థలాలకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. దీనిని ఆసరాగా చేసుకుని నకిలీ పత్రాలు సృష్టించి ప్లాట్లుగా మార్చి అమాయక ప్రజలకు విక్రయిస్తున్నారు. జమ్మికుంట పరిసరాల్లో దాదాపు రూ. 10 కోట్లపైగా విలువైన ప్రభుత్వ భూములు ల్యాండ్ మాఫియా చేతుల్లోకి వెళ్లినట్లు స్థానికులు మరియు ప్రజాసంఘాలు ఆందోళనలు చేపట్టారు. అధికారులకు ఫిర్యాదులు చేసినా రాజకీయ ఒత్తిళ్ల వల్ల సరైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. జమ్మికుంట పరిధిలోని విలాసాగర్ వంటి గ్రా మాల్లో పెద్ద ఎత్తున అక్రమ ఇసుక నిల్వలు , రవాణా యథేచ్ఛగా సాగుతున్నాయి. ఇటీవల టా స్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి దాదాపు 150 ట్రాక్టర్ల అక్రమ ఇసుకను సీజ్ చేశారు. ఇలాంటి సహజ వనరుల దోపిడీని అరికట్టడానికి కూడా మైనింగ్, రెవెన్యూ శాఖలతో స్వతంత్రంగా పనిచేసే హైడ్రా లాంటి వ్యవస్థే సరైన పరిష్కారమని స్థానికులు భావిస్తున్నారు.

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో మరియు జమ్మికుంట వంటి మున్సిపాలిటీలలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెరువు శిఖం భూములను, సహజ సిద్ధమైన నాలాలను ఆక్రమించి రోడ్లు, వెంచర్లు వేయడంవల్ల స్వల్ప వర్షాలకే కాలనీలు మరియు ప్రధాన రోడ్లు చెరువులుగా మారుతున్నా యని, హైదరాబాద్ తరహాలోనే ఇక్కడి చెరువులను కాపాడటానికి హైడ్రా లాంటి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ రంగంలోకి దిగాలని ప్రజలు కోరుతున్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గత ప్రభుత్వాల కాలంలో కీలక ప్రజాప్రతినిధుల ప్రధాన అనుచరులు, ల్యాండ్ మాఫియా ముఠాలుగా ఏర్పడి రికార్డులను తారుమారు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. రెవెన్యూ రికార్డుల్లో ఫేక్ సర్వే నంబర్లు సృష్టించి, ఫోర్జరీ డాక్యుమెంట్లతో ప్రైవేట్ మరియు సామాన్యుల స్థలాలను లాక్కున్న సంఘటనలపై పోలీసులు కేసులు కూడా నమోదు చేశారు. ల్యాండ్ రిజిస్ట్రేషన్లలో జరిగిన అక్రమాల కారణంగా కరీంనగర్ పరిధిలో కొన్ని ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్లు కూడా నిలిచిపోయిన పరిస్థితులు వచ్చాయి. జమ్మికుంట మరియు కరీంనగర్ ప్రజలు, బాధితులు కోరుకునేది ఒక్కటే... స్థానిక రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ల్యాండ్ మాఫియాతో చేతులు కలపడం వల్లే ఈ అక్రమాలు జరుగుతున్నా యి. కాబట్టి, హైదరాబాద్ హైడ్రా లాగా స్వతంత్ర అధికారాలు ఉన్న కమిషనరేట్ వ్యవస్థను క రీంనగర్ ఉమ్మడి జిల్లాకు ఏర్పాటు చేయాలి. అప్పుడే ఈ భూబకాసురుల నుంచి ప్రభుత్వ ఆస్తు లు, చెరువులు మరియు పేదల స్థలాలు సురక్షితంగా ఉం టాయని డిమాండ్ చేస్తున్నారు.

### న్యాయవ్యవస్థలో లొసుగులే మాఫియాకు ఆయుధం

భూ మాఫియా సామాన్యులపై లేదా ప్రభుత్వ భూములపై అక్రమాలకు పాల్పడుతున్నప్పుడు, వారిపై కోర్టులలో పిటిషన్లు లేదా పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్స్ (పిల్) దాఖలైనా సరే... వారు న్యాయవ్యవస్థలోని లసుగులను, ఫోర్జరీ పత్రాలను వాడుకుంటూ తమకు అనుకూలమైన స్టే ఆర్డర్లులేదా తీర్పులు పొందుతుంటారు. లోక్ అదాలత్ అనేది ఇరు పక్షాల పరస్పర అంగీకారంతో వివాదాలను పరిష్కరించే వేదిక. దీనిని ల్యాండ్ మాఫియా ఒక ఆయుధంగా వాడుకుంటోంది. ఉ దాహరణకు ఒక వివాదాస్పద ప్రభుత్వ భూమిపై మాఫియాకు చెందిన ఇద్దరు వ్యక్తులు (ఒకరుకొనుగోలుదారు, మరొకరు అక్రమ యజమానిగా) నకిలీ సివిల్ కేసు వేసుకుంటారు. ఆ తర్వాత ఇద్దరూ కలిసి లోక్ అదాలత్‌కు వెళ్లి "మేము రాజీ పడ్డాము, ఈ భూమి నాదే" అని ఒక అవా ర్డు (తీర్పు) పాస్ చేయించుకుంటారు. ఇందులో అసలు భూమి యజమాని అయిన ప్రభుత్వానికి (లేదా రెవెన్యూ శాఖకు) ఎలాంటి నోటీసులు ఇవ్వరు. ఉదాహరణకు, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా కప్రాలోని రూ. వందల కోట్ల విలువైన 90 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇలాగే 2019లో లోక్ అదాలత్ ద్వారా ప్రైవేట్ వ్యక్తులు కొట్టేయాలని చూడగా, ఇటీవల తెలంగాణ హైకోర్టు లోక్ అ దాలత్ ఆర్డర్‌పై స్టే విధించింది. కోర్టులు ప్రాథమికంగా పత్రాలు, సాక్ష్యాల ఆధారంగా పనిచేస్తాయి. దీనిని మాఫియా అనుకూలంగా మార్చుకుంటోంది. దశాబ్దాల క్రితం నాటి ప్రభుత్వ రికార్డులను, ఆర్కైవ్స్ డిపార్ట్‌మెంట్‌లోని పాత ఫర్మానాలను, సేత్వార్లను ఫోర్జరీ చేస్తారు. ఉ దాహరణకు, రాయదుర్గం భూముల కేసులో స్టేట్ ఆర్కైవ్స్ రికార్డులను తారుమారు చేసి, నకిలీ సేల్ డీడ్స్ సృష్టించి మాఫియా హైకోర్టు నుండి అనుకూల తీర్పు పొందింది. ఆ తర్వాత ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. షాద్‌నగర్, శంషాబాద్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను ఆక్రమించడానికి ఏకంగా గతంలో జడ్జీలు ఇవ్వని తీర్పులనే కంప్యూటర్లలో ఫోర్జరీ చేసి నకిలీ కోర్టు ఉత్తర్వులను సృష్టించిన ఉదంతాల పై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) ఏర్పాటుకు ఆదేశించింది.

### అధికార్ల లాలూచీలు

కోర్టులో పిల్ లేదా కేసు పడినప్పుడు, ప్రభుత్వ పక్షాన రెవెన్యూ లేదా మున్సిపల్ అధికారులు 'కౌంటర్ అఫిడవిట్' దాఖలు చేయాలి. ల్యాండ్ మాఫియా స్థానిక అధికారులను లంచాలతో మేనేజ్ చేసి, కోర్టులో ప్రభుత్వం తరపున "బలహీనమైన వాదనలు" వినిపించేలా లేదా "తప్పుడు స మాచారంతో కూడిన అఫిడవిట్లు" వేసేలా చూస్తారు. దీంతో కోర్టుకు సరైన సమాచారం అందక, అక్రమార్కులకు అనుకూలంగా తీర్పులు వస్తాయి. అడవుల భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించిన ఇలాంటి ఒక కేసులోనే సుప్రీంకోర్టు తెలంగాణ ప్రభుత్వ అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ జరిమానా విధించింది. కోర్టులో ప్రధాన కేసు తేలడానికి సంవత్సరాలు పడుతుంది. ల్యాండ్ మాఫియా టాప్ లాయర్లను పెట్టుకుని, సాంకేతిక కారణాలు చూపిస్తూ కోర్టు నుండి తక్షణమే 'స్టే' లేదా 'స్టేటస్ కో' ఆర్డర్ సాధిస్తుంది. ఈ ఆర్డర్ ఉన్నంత కాలం అధికారులు ఆ అక్రమ నిర్మాణాన్ని కూల్చలేరు. ఈ గ్యాప్‌లోనే మాఫియా ఆ స్థలాన్ని ఇతరులకు అమ్మిచేసి చేతులు దులుపుకుంటుంది. వివాదంలో ఉన్న భూమిని మాఫియా త్వరత్వరగా ప్లాట్లుగా మార్చి అమాయక ప్రజలకు అమ్మేస్తుంది. కోర్టులో పిల్ నడుస్తున్నప్పుడు, "ఇక్కడ వందలాది మంది పేదలు/అమాయకులు ఇళ్లు కొనుక్కున్నారు, వారిని రోడ్డున పడేయలేము" అనే మానవీయ కోణాన్ని కోర్టు ముందు ప్రదర్శించి, ఆ కట్టడాలను క్రమబద్ధీకరించుకునేలా అనుకూల ఉత్తర్వులు సాధిస్తారు. ల్యాండ్ మాఫియాకు ఉండే రాజకీయ అండ, ఆర్థిక బలం, మరియు రెవెన్యూ అధికారుల సహకారం వల్లనే వారు చట్టాన్ని చుట్టేస్తూ కోర్టులను సైతం తప్పుదోవ పట్టించగలుగుతున్నారు. అందుకే, కోర్టుల పరిమితులను దాటి క్షేత్రస్థాయిలో అక్రమాలను తక్షణమే కూల్చివేయడానిక ి హైడ్రా లాంటి ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థ అవసరమని తెలంగాణ ప్రజలు బలంగా నమ్ముతున్నారు.

### హైడ్రా కమిషనర్‌కు వినతిపత్రం

ఇటీవల వివిధ జిల్లాల ప్రతినిధులు హైదరాబాద్‌లో హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌ను కలిసి ఒక వినతిప్రతం సమర్పించారు. ఈ వినతిపత్రాన్ని ప్రధానంగా 'స్పీక్స' (సొసైటీ ఫర్ పీపుల్‌ఎంపవర్‌మెంట్ విత్ యాక్షనబుల్ నాలెడ్జ్) అనే సామాజిక సంస్థ ఆధ్వర్యంలో నిజామాబాద్, కామారెడ్డి, సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి, రంగారెడ్డి మరియు హైదరాబాద్ జిల్లాలకు చెందిన ప్రతినిధుల బఅందం కమిషనర్‌కు అందజేసింది. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో, పట్టణాల్లో హైడ్రా లాంటి ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీని ఏర్పాటు చేయాలి. కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా దీనిని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని డిమాండ్ చేశారు. వేగంగా జరుగుతున్న పట్టణీకరణ వల్ల జిల్లాల్లోని చెరువులు , సహజ సిద్ధమైన కాలువలు/ నాలాలు , ప్రజా పార్కులు మరి యు విలువైన ప్రభుత్వ భూములు తీవ్రమైన ఆక్రమణలకు గురవుతున్నాయని, వాటిని కాపాడటానికి హైడ్రా అవసరమని పేర్కొన్నారు. ఇటీవల వరంగల్, నిజామాబాద్, కామారెడ్డి వంటి జిల్లాల్లో సంభవించిన తీవ్రమైన వరదలను ప్రతినిధులు వినతిపత్రంలో ప్రస్తావించారు. సహజ కాలువలను, నాలాలను ల్యాండ్ మాఫియా ఆక్రమించి పూడ్చివేయడం వల్లే పట్టణాలు ముంపునకు గురవుతున్నాయని వివరించారు. జిల్లాల్లో భూఆక్రమణలను అడ్డుకోవడంలో స్థానిక రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖల మధ్య సరైన సమన్వయం ఉండటం లేదని, అందువల్ల హైడ్రా లాంటి ఒకే ఒక శక్తివంతమైన స్వతంత్ర వ్యవస్థ ద్వారా ప్రభుత్వ ఆస్తులను పర్యవేక్షించాలని కో రారు. అక్రమ నిర్మాణాల కూల్చివేత, చెరువుల పునరుద్ధరణ విషయంలో హైడ్రా తీసుకుంటున్న చర్యలకు జిల్లాల ప్రజల తరపున పూర్తి మద్దతు మరియు సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ వినతి పత్రాన్ని స్వీకరించిన అనంతరం కమిషనర్ ఎ.వి. రంగనాథ్ మాట్లాడుతూ... జిల్లాల నుండి కూడా ఆక్రమణల నియంత్రణకు వినతులు రావడం ప్రజల్లో ఈ వ్యవస్థపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. అయితే దీని విస్తరణపై ప్రభుత్వం పాలసీపరమైన తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉ ందని ఆయన స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్‌లోని గొలుసుకట్టు చెరువులను కాపాడుకోవడంలో నిర్లక్ష్యం చేయడం వల్లే ఇప్పుడు నగరానికి ఈ పరిస్థితి వచ్చిందని గుర్తుచేస్తూ, ప్రస్తుతం ఈ జిల్లాల్లో ఉన్న పాత చెరువులు మరియు కుంటలను కాపాడుకోవడానికి తక్షణమే హైడ్రా తరహా రక్షణ వ్యవస్థ అవసరమని ప్రతినిధులు వివరించారు. రంగారెడ్డి జిల్లాలోని ము న్సిపాలిటీలు మరియు కార్పొరేషన్ పరిధిలో ప్రజల కోసం కేటాయించిన పార్కులు , లేఅవుట్లలోని ఓపెన్ స్పేసెస్ ల్యాండ్ మాఫియా చేతుల్లోకి వెళ్తున్నాయని ఫిర్యాదు చేశారు. జిల్లాలలో ఒక చెరువు లేదా నాలా ఆక్రమణకు గురైనప్పుడు, దానిపై చర్యలు తీసుకోవడానికి రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖలు ఒకరిపై ఒకరు నెట్టుకుంటూ కాలయాపన చేస్తున్నాయని స్పీక్ ప్రతినిధులు కమిషనర్ దఅష్టికి తీసుకెళ్లారు. ఈ శాఖల మధ్య సమన్వయం లేకపోవడాన్ని ల్యాండ్ మాఫియా తమకు అనుకూలంగా మార్చుకుంటోందని, అందుకే ఈ అన్ని శాఖలను ఒకే తాటిపైకి తెచ్చి కఠిన చర్యలు తీసుకోగల హైడ్రా లాంటి ఒకే ఒక్క స్వతంత్ర యంత్రాంగం రాష్ట్రవ్యాప్తంగా పనిచేయాలని వారు డిమాండ్ చేశారు.

### ఇప్పుడున్న చట్టాలు చాలు

హైడ్రా వచ్చే వరకు జిల్లాల్లో ఆక్రమణలను అడ్డుకోవడానికి ఇప్పటికే ఉన్న చట్టాలను సమర్థ వంతంగా వాడుకోవచ్చని ఆయన ప్రజాసంఘాలకు సూచించారు. తెలంగాణ మున్సిపాలిటీల చ ట్టం, నీటిపారుదల శాఖ , మరియు రెవెన్యూ చట్టాల ప్రకారం... జిల్లాల్లోని కలెక్టర్లకు, మున్సిపల్ కమిషనర్లకు అక్రమ నిర్మాణాలను కూల్చివేసే పూర్తి చట్టపరమైన అధికారాలు ఇప్పటికే ఉన్నాయి. జిల్లాల్లో భూమాఫియా, చెరువుల ఆక్రమణలపై స్థానిక కలెక్టర్ల నేతఅత్వంలోని టాస్క్ ఫోర్స్ కమిటీలను చురుగ్గా మార్చాలని, ప్రజలు నేరుగా కలెక్టరేట్లలోని గ్రీవెన్స్ సెల్స్ (ప్రజావాణి) ద్వారాచట్టపరమైన ఫిర్యాదులు దాఖలు చేయాలని సూచించారు. లోక్ అదాలత్ మరియు సివిల్ కోర్టుల ద్వారా ల్యాండ్ మాఫియా తప్పుడు డిక్రీలు పొందుతున్న అంశంపై ఆయన స్పందిస్తూ... ఇ టువంటి మోసపూరిత ఆర్డర్లు వచ్చినప్పుడు, వాటిని చట్టబద్ధంగా ఎలా సవాలు చేయాలో వివ రించారు. ప్రభుత్వానికి లేదా అసలు యజమానులకు నోటీసులు ఇవ్వకుండా తీసుకున్న లోక్ అదాలత్ అవార్డులను హైకోర్టులో రిట్ పిటిషన్ ద్వారా సవాలు చేసి రద్దు చేయించవచ్చని, ఇందుకు సంబంధించి ఇటీవల వచ్చిన ఉన్నత న్యాయస్థానాల తీర్పులను ఉ దహరించారు. ల్లాల్లోని చెరువుల ఎఫ్‌టిఎల్ , బఫర్ జోన్ మ్యాపులను, రెవెన్యూ రికార్డులను సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించి, ఆక్రమణల ఆధారాలను సిద్ధం చేసుకోవాలని ప్రజాసంఘాలకు సూచించారు. పౌరులు చట్టం పట్ల అవగాహన కలిగి ఉండి, అక్రమ వెంచర్లు పడుతున్నప్పుడే ప్రాథమిక దశలోనే అధికారులపై చట్టపరమైన ఒత్తిడి తేవాలని ఆయన అభిప్రాయపడ్డారు.

### ఇంకా స్పందించని ప్రభుత్వం

హైదరాబాద్ అవతలి జిల్లాల (కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్, కామారెడ్డి తదితర) నుండి హైడ్రా తరహా వ్యవస్థను ఏర్పాటు చేయాలనే డిమాండ్ ప్రజలు, ప్రజాసంఘాల (ఉదా హరణకు 'స్పీక్' సంస్థ) నుండి బలంగా వస్తున్నప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం దీనిని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా విస్తరించలేదు. జిల్లాల్లో కూడా హైడ్రా కావాలనే ప్రజా ఆకాంక్షలపై హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్ ఇటీవల క్లారిటీ ఇచ్చారు. జిల్లాల పర్యటనల్లో స్థానిక పాత్రికేయులు, ప్రజలు అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందిస్తూ...జిల్లాల్లోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల రక్షణకు ఇలాంటి వ్యవస్థ రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్న మాట వాస్తవమేనని అంగీకరించారు. అయితే, ప్రస్తుతం హైడ్రా పరిధి కేవలం హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ ఆర్) లోపల మాత్రమే పరిమితమై ఉందని, రాష్ట్రవ్యాప్త విస్తరణపై ప్రభుత్వం ఇంకా ఎలాంటి తుది చట్టపరమైన ఉత్తర్వులు జారీ చేయలే దని ఏజెన్సీ స్పష్టం చేసింది. అయితే రాష్ట్రవ్యాప్తంగా హైడ్రాకు ప్రత్యేక విభాగాలు పెట్టడానికి బదులుగా, ఆయా జిల్లాల కలెక్టర్లకే హైడ్రా తరహా స్వతంత్ర అధికారాలు, టాస్క్ ఫోర్స్ బలగాలను కేటాయించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఎఫ్‌టి ఎల్ , బఫర్ జోన్లలోని అక్రమ నిర్మాణాలను గుర్తిం చి, నిర్దిష్ట గడువులోగా వాటిని తొలగించేలా కలెక్టర్లకు మున్సిపల్, రెవెన్యూ చట్టాల ద్వారా మరిన్ని చట్టబద్ధమైన అధికారాలు కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. గతంలో ఖమ్మం, వరంగల్, నిజామాబాద్ ప్రాంతాల్లో సంభవించిన భారీ వరదల కు సహజ సిద్ధమైన నాలాలు, కాలువలు ఆక్రమణకు గురికావడమే ప్రధానకారణమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా గుర్తించారు. ఖమ్మం పర్యటన సందర్భంలోనే ముఖ్యమంత్రి స్థానిక అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. "హైదరాబా ద్‌లోనే కాదు, జిల్లాల్లోకూడా చెరువుల ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉన్న పెద్దల అక్రమ కట్టడాలను ఉపేక్షించ వద్దు" అని స్ప ష్టం చేశారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా స్థానిక యంత్రాంగమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం జిల్లాలకు విస్తరించడానికి ముందే, హైదరాబాద్‌లో హైడ్రా చట్టపరమైన సవాళ్లను ఎదుర్కోవడానికి వీలుగా క్యాబినెట్ ఆమోదంతో ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి పూర్తి చట్టబద్ధత కల్పించింది. అంతేకాకుండా, హైడ్రాకు అదనంగా రూ. 72 కోట్ల బడ్జెట్ నిధులు కేటాయిం చడంతో పాటు, సొంతంగా హైడ్రా పోలీస్ స్టేషన్లను కూడా ఏర్పాటు చేసి దానికి గట్టి పునాది వేస్తోంది. ఇక్కడ పూర్తి విజయం సాధించిన తదుపరి దశలోనే కార్పొరేషన్లు ఉన్న వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ వంటి నగరాలకు దీనిని విస్తరించే యోచన చేయవచ్చని విశ్లేషకు లు భావిస్తున్నారు. జిల్లాల్లో భూమాఫియాపై చర్యల కోసం ప్రజల నుండి వస్తున్న వినతులను ప్రభుత్వం సానుకూలం గానే చూస్తోంది. ప్రస్తుతాని కి హైడ్రాను నేరుగా జిల్లాలకు పంపకపోయినా, స్థానిక మున్సిపల్, మైనింగ్,రెవెన్యూ శాఖల ద్వారా జమ్మికుంట మరియు ఇతర ప్రాంతాలలో అక్రమ ఇసుక రవాణా, ప్రభుత్వ భూముల కబ్జాలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల చేత దాడులు చేయిస్తూ చర్యలు తీసుకుంటోంది.




నిష్పక్షపాత వార్తల నిజరూపం

22ND ANNIVERSARY వసంతాల అక్షరోద్యమం 2004-2026

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 16-08-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 129 రూ॥ 6.00













చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# Growing demand in districts for a HYDRA-like agency

HYDRAA

- Encroachments rampant in Karimnagar, Warangal, and Khammam districts
- Representatives submit memorandum to HYDRA Commissioner




- Government yet to respond
- Existing laws are sufficient to curb encroachments
- Legal loopholes provide a shield for the land mafia
- Land encroachment strategies constantly evolving
- Natural water resources damaged by illegal real estate ventures
- Land mafia expanding alongside rapid urbanization











- Environmental damage inevitable unless suppressed with an iron fist

***Hyderabad , NetiDhathri :***
Inspired by HYDRA's success in Hyderabad, there is a strong demand from the public and civil society organizations to establish a similar specialized agency—or expand HYDRA statewide—to curb land grabbing and lake encroachments in districts like Karimnagar, Jammikunta, Warangal, Khammam, and Nizamabad. Allegations have surfaced that in Karimnagar city, major structures—including the Government Collectorate, Ambedkar Stadium, and offices for BSNL, IT, and LIC—were constructed within the Full Tank Level (FTL) and buffer zones of lakes. While there is local debate that a HYDRA-like agency might necessitate the removal of government offices first, residents in areas like Jammikunta are deeply concerned as encroachers continue to seize land belonging to common citizens and smaller water bodies. Allegations regarding the tampering of records, irregularities in land mutations, and the registration of properties without the necessary link documents have made the Warangal region a focal point for land disputes. With the local land mafia encroaching upon the lands of ordinary citizens and designated park spaces within residential colonies, there is a growing demand for an enforcement mechanism capable of taking strict action. Previously, the damage caused by encroachments on storm-water drains and tanks during heavy rains and floods in Khammam sparked significant debate. During his visit to Khammam, Chief Minister Revanth Reddy himself ordered officials to demolish illegal structures located within the Full Tank Level (FTL) limits of water bodies. Locals are now calling for the deployment of special task forces to protect water resources in their areas as well. Rapid urbanization is underway in districts like Nizamabad; taking advantage of this, the real estate mafia is allegedly encroaching upon government lands, canals, and small water bodies to sell them as housing plots. Against this backdrop, residents are urging that—much like HYDRA is protecting government lands and tanks worth thousands of crores from the clutches of the corrupt and land grabbers in Hyderabad—lands in their districts also be liberated from such encroachers. People believe that their properties can only be safeguarded if a system is implemented in the districts that cracks down heavily on offenders through the coordination of the Revenue and Police departments, free from political interference.

## In the vicinity of Jammikunta...

With the rampant activities of the land mafia and the encroachment of government lands in Karimnagar district—specifically in the urban and rural areas of Jammikunta—there is a strong demand from locals for a robust enforcement mechanism similar to HYDRA to crack down on these issues. Land grabbers are brazenly occupying valuable government lands in key areas, such as the outskirts of Kothapalli village (Survey No. 431) within the Jammikunta municipal limits. These plots are in high demand due to their location along the main road connecting Jammikunta and Illandakunta. Capitalizing on this, perpetrators are creating fake documents, converting the land into plots, and selling them to unsuspecting buyers. Locals and civil society groups have raised concerns that government lands worth over ¹ 10 crore in the Jammikunta area have fallen into the hands of the land mafia. There is criticism that, despite complaints being lodged with officials, appropriate action is not being taken due to political pressure. Large-scale illegal sand stockpiling and transportation are also proceeding unchecked in villages like Vilasagar within the Jammikunta region. Recently, Task Force police conducted raids and seized illegal sand amounting to approximately 150 tractor loads. Locals believe that a HYDRA-like body—operating independently alongside the Mining and Revenue departments—is the right solution to curb such exploitation of natural resources.

Residents are demanding the deployment of a special task force—similar to Hyderabad's HYDRA—to protect local water bodies, noting that even light rains turn colonies and main roads into waterlogged zones because real estate developers have encroached upon tank-bed lands (shikham lands) and natural drainage channels to lay roads and housing ventures. Across the erstwhile Karimnagar district, there are allegations that key aides of past public representatives and land mafia gangs colluded to manipulate land records. Police have registered cases regarding incidents where fake survey numbers were created in revenue records and forged documents were used to usurp private lands and properties belonging to ordinary citizens. Irregularities in land registrations even led to a halt in registration services in certain parts of Karimnagar. The people and victims in Jammikunta and Karimnagar believe that these illegal activities persist because local revenue and municipal officials are colluding with the land mafia. Therefore, they are demanding the establishment of an independent commissionerate system—modeled after Hyderabad's HYDRA—for the erstwhile Karimnagar district, asserting that only such a measure can safeguard government assets, water bodies, and the lands of the poor from these predatory land grabbers.

## Legal Loopholes: A Weapon for the Mafia

When the land mafia engages in illegal activities involving common people's properties or government lands, they often manage to secure favorable stay orders or judgments by exploiting loopholes in the judicial system and using forged documents—even when petitions or Public Interest Litigations (PILs) are filed against them. The Lok Adalat serves as a platform for resolving disputes through the mutual consent of both parties; however, the land mafia has turned this mechanism into a weapon. For instance, two individuals linked to the mafia might stage a collusive civil suit regarding a disputed piece of government land—with one acting as the 'buyer' and the other as the 'illegal owner.' They then approach the Lok Adalat, declare that they have reached a compromise, and obtain an award (judgment) stating, "We have settled the matter; this land belongs to me." Crucially, the actual owner of the land—the government or the Revenue Department—receives no notice during this process. A notable example occurred in 2019 in Kapra, Medchal-Malkajgiri district, where private individuals attempted to usurp 90 acres of government land (valued at hundreds of crores of rupees) via the Lok Adalat; the Telangana High Court recently stayed that Lok Adalat order.

Courts primarily function based on documents and evidence, a fact that the mafia exploits to its advantage. They forge decades-old government records, as well as old official decrees (pharmanas) and land registers (setwars) held by the Archives Department. For instance, in the Raidurgam lands case, the land mafia manipulated State Archives records and created fake sale deeds to secure a favorable verdict from the High Court; the government subsequently had to approach the Supreme Court. The Telangana High Court expressed severe displeasure and ordered the constitution of a Special Investigation Team (SIT) regarding incidents where fake court orders were fabricated—using computers to forge judgments that judges had never actually delivered—in order to encroach upon government lands in the Shadnagar and Shamshabad areas.

## Collusion by Officials

When a Public Interest Litigation (PIL) or a lawsuit is filed in court, revenue or municipal officials are required to submit a 'counter-affidavit' on behalf of the government. The land mafia manages local officials through bribes, ensuring that the arguments presented on the government's behalf are weak or that the affidavits filed contain incorrect information. Consequently, the court fails to receive accurate information, leading to verdicts that favor the encroachers. In one such case involving the handing over of forest lands to private individuals, the Supreme Court expressed strong dissatisfaction with the conduct of Telangana government officials and imposed a fine. It often takes years for the main case to reach a final resolution in court. The land mafia engages top lawyers to secure immediate 'stay' or

06 లో







నిఖార్సయిన వార్తల నిలయం

22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 16-08-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 129 రూ॥ 6.00








చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# పేదలా! శాపగ్రస్థులా!!

## 80 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ఇంకా కూడు, గూడు, గుడ్డకు నోచుకోలేదా!

- పల్లెలో బతకలేదు.. పట్నం లో చోటుదొరకదు.
- గాలి, నీరు, భూమి, ఆకాశం అందరివీ అంటారు.
- భూమి ని మాత్రం ఖరీదు చేసి పేదలకు దూరం చేశారు.
- పెత్తందారురులు తమ కబంద హస్థాలలో దాచుకున్నారు.
- పిల్లలను చదివించుకోలేదు.. గంపెడు పిల్లలను మాత్రం కంటూ పోతాడు.
- పిల్లలను కనండి అని పాలకులు సొల్లు మాత్రం చెబుతుంటారు.
- యువత తగ్గిపోతుందంటారు..వయసు మళ్ళిన వాళ్లు పెరిగిపోతున్నారంటారు.
- జనాభా దేశానికి భారమని గతంలో అన్నారు.
- 140 కోట్ల జనాభా దాటుతున్నా ఇంకా కనమంటున్నారు.
- శతాబ్దాలు గడిచిన పేదవాడు గుంటెడు భూమికి నోచుకోలేదు.
- ఆఖరుకు వంద గజాలకు దిక్కులేదు.
- పాలకులు పంచలేరు.. పేదోడు కొనుక్కోలేడు.
- కిరాయిలకు ఉండలేదు.. ఇల్లు కొనుక్కోలేడు.
- పేదరికం లోకి ప్రజలనే నాయకులు నెట్టేస్తున్నారు.
- మీ కర్మ మీరు అనుభవించాలని వదిలేస్తున్నారు.
- విద్య, వైద్యానికి సక్కగ దిక్కులేదు.
- పుట్టిన వాళ్లు శాపగ్రస్తులుగా బతికినా పర్వాలేదనుకుంటున్నారు.
- బియ్యం ఇస్తున్నాం కడుపు నింపుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు.







**హైదరాబాద్, నేటిధాత్రి:**
ఏమి మరెను ఏమీ మారెనురా.. పేదోళ్ల బతుకులు అని స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మాట్లాడుతూనే వున్నారు. 80 స్వతంత్ర భారతావని కూడా అదే పాడుకుంటున్నాం. అదే చెప్పుకుంటున్నాం. ఈ సమాజంలో పేదలు , మధ్య తరగితి ప్రేజలు శాపగ్రస్తులా!! పాప గ్రస్తులా!! పేదలుగా పుట్టడమే పాపమా? లేక శాపగ్రస్తులై జీవితాంతం బతకడమేనా? ఎన్నికల నాడు ఐదేళ్ల కోసారి వచ్చే నాయకులు ముందుగా చెప్పే మాట పేదల జీవితాల్లో వెలుగులు. మేం అదికారంలోకి వస్తే పేదల జీవితంలో కొత్త శకం మొదలౌతుందని చెబుతుంటారు. కాని అలాంటి ఐదేళ్లు ఎనభై సంవత్సరాలలో ఎన్నో వెళ్లిపోయాయి. నాయకులు , పాలకులు వస్తూనే వున్నారు. పోతూనే వున్నారు. చరిత్రకారులుగా మిగిలిపోతున్నారు. పేదల జీవితాలలో వెలుగులు నింపింది మా నాయకుడే అని గొప్పలు చెప్పుకుంటున్నారు. ఎన్నికలొచ్చినప్పుడు మళ్లీ మళ్లీ అదే చెబుతున్నారు. అంటే పేదరికం పోలేదు. పోదు. అని నాయకులకు తెలుసు. పేదరికం పోగొట్టడం మా వల్ల కాదని పరోక్షంగా చెప్పినట్లే.. అమాయక ప్రజలు ఈ మాటలు చెప్పిన ప్రతి పార్టీ నమ్ముతూనే వుంటారు. ప్రతి నాయకుడికి జేజేలు కొడుతూనే వుంటారు. ఎందుకంటే ఆశ..అనేది పేదవాడి బలహీనత. తాను బతికేంతనే నిత్యం సంపాదించుకోలేడు. చేద్దామన్నా చేతి నిండా రోజూ పని వుండదు. కాని చేతగాని వాళ్లే పని లేని అంటుంటారని మళ్లీ అదే నాయకులు పేదలను తిడుతుంటారు. నీతి వాఖ్యాలు చేబుతుంటారు. వినడం పేదలకు అలవాటైపోపోయింది. చెప్పడం నాయకులకు పరిపాటైపోయింది. పేదవాడు పల్లెలో బతకలేడు. పట్నంలో బతకలేడు. ఇందిరాగాంధీ కాలం నుంచి ఇండ్లు ఇస్తున్నామంటారు. ఇప్పటికీ దేశంలో సగానికి పైగా ఇండ్లు లేని వాళ్లున్నారు. వున్నా అవి మురికి కాలువల పక్కన, ఎప్పుడు అదికారులొచ్చి కూల్చేస్తారో అని భయపడుతూ బిక్కుబిక్కు మంటూ నిద్రలేని రాత్రులు గడుపుతూనే వుంటారు. ఓ వైపు 140 కోట్ల జనాభాలో ఇప్పటికీ సగం మంది ఆకలి కేకలతో బాధపడుతూనే వున్నారు. పోషకాహారాలు లేక ఆరోగ్యాలు పాడుచేసుకుంటున్నారు. సరైన వైద్య సదుపాయాలు అందక ప్రాణాలు కోల్పోతున్నారు. రేషన్ కార్డు ఇవ్వడానికి కూడా నాయకులు రూపాయి వసూలు చేసే దుష్ట రాజకీయ చరిత్రలో పేదల సంక్షేమం నిత్యం రామకోటి రాసినట్లు నాయకులు చెబుతూనే వుంటారు. కాని ఏం జరగుతోంది. కూడు, గూడు, గుడ్డ సరిగ్గా లేదు. అందడం లేదు. విద్య వైద్యం అందక ఎంతోమంది నిరక్షరాస్యులుగా మిగిలపోతున్నారు. అసలే పేదలు, అందులోనూ విదివంచితులుగా ఆరోగ్యాలు కూడా పాడైన వాళ్లకు వైద్యం అందక పుట్టుకతోనే నరకం అనుభవిస్తున్న వాళ్లు ఎంతో మంది వున్నారు. కాని రాజకీయ పార్టీలు తమ అదికారం కోసం చేసే విన్యాసాల మూలంగా జనం ఆకలికేకలతో అల్లాడుతున్నారు. దేశ జనాభా విపరీతంగా పెరిగిపోతోంది. కంట్రోల్ చేయకపోతే దేశానికే ప్రమాదమని ఓ పార్టీ ఓ 50ఏళ్లక్రితం పిలుపునిచ్చింది. జనాభా నియంత్రణ కొంత జరిగింది. అప్పుడేమో ఇద్దరు లేక ముగ్గురు అని కొంత కాలం చెప్పారు. ఒక్కరు ముద్దు ఇద్దరు చాలు అని మరి కొంత కాలం చెప్పారు. ఇప్పుడు ఎంత మందిని కంటారో కనండి అని అదే నాయకులు, అదే పార్టీలు పిలుపునిస్తున్నాయి. అంటే ఇప్పుడున్న పేదల జీవితాలే త్రిశంకు స్వర్గంలో వేలాడుతున్నాయి. ఇంకా పిల్లలు కంటూ పోవాలని సూచిస్తున్నారు. జనాభా సూచి పెరిగితే సరిపోతుందా? అభివృద్దిసూచి, ప్రగతిసూచి, ఆదాయ సూచి, వైద్య సూచి పెరగొద్దా? ఇది మాత్రం ఎవరూ చెప్పరు. ఎందుకంటే ఇంకా వంద సంవత్సరాలైనా సరే మన దేశంలో పేద ప్రజల జీవితాల్లో వెలుగులురావు. మధ్య తరగతి ప్రజల గోస తీరదు. ఉప్పు పప్పు నుంచి మొదలు ఏది కొనాలన్నా ఇబ్బందే. కొనబోతే కొరివి, అమ్మబోతే అడవి అని పెద్దలు ఎప్పుడో ఎందుకు చెప్పారో ఈ తరానికి మాత్రం పూర్తిగా అర్థమౌతోంది. ఎందుకంటే పేద, మధ్య తరగతి వారికి ఇప్పుడు సొంతిల్లు ఒక కల. ఇక మధ్య తరగతి ప్రజల కథ మరోలా? ఓ యాభై ఏళ్లకు వెనక్కి వెళ్తే పల్లెల్లో ప్రతి ఒక్కరికి ఏదో ఒక ఇల్లు వుండేది. అది చిన్నదో, పెద్దదో సొంతమనుకునే ఓ గూడు వుండేది. కాని యాభై ఏళ్లలో జీవితాలు గిర్రున తిరిగిపోయాయి. ఇప్పుడు సొంతిల్లు లేని వారు నూటికి యాభై శాతం వున్నారు. ఒక వేళ పల్లెల్లో వున్నా, వాటిలో చాల మంది నివాసం వుండడం లేదు. పల్లెల్లో కూడా కిరాయిలకు



వుంటున్నారు. పాత ఇండ్లు పనికిరాక, కూలిపోయి, చెదిరిపోయి వున్నాయి. ఇక పట్నాలలో సొంతిల్లు అనేది ఒక బ్రహ్మ పదార్థమైపోయింది. సరిగ్గా ఇరవై ఐదు సంవత్సరాల క్రితం రియల్ వ్యాపారం అనేది ఒక్కసారిగా వెలుగు చూసింది. అంతకు ముందు ఆ పేరుతో వ్యాపారం వున్నా, అది కేవలం పెద్ద పెద్ద పట్టణాలకే పరిమితమైపోయి వుంది. కాని అది ఒక్కసారిగా చిన్న చిన్న పట్టణాలకు కూడా పాకింది. వంద రూపాయలకు గజం వున్న స్థలాలు కూడా వెయ్యి, నుంచి పది వేల రూపాయలకు చేరింది. ఇక ఇప్పుడైతే ఓ మోస్తరు పట్టణ ప్రాంతమైతే చాలు గజం రూ.50 నుంచి లక్ష వరకు కూడా పెరిగాయి. జిల్లా కేంద్రాల్లో కోట్లు పెడితే గాని ఓ సొంతిల్లు కొనుక్కోలేం. నివాసం వుండలేం. పదివేలకు తక్కువ కాకుండా కిరాయికి ఇల్లు తీసుకోలేం. ఎందుకంటే మధ్య తరగతి జీవితాలు ఎప్పుడూ అడకత్తెరలో పోకచెక్కలే!! ఇప్పుడున్న పరిస్థితుల్లో వంద గజాల భూమి కొనుగోలు చేసుకోవాలంటే కష్టం. చేసే పనికి, వచ్చే ఆదాయానికి , పెరిగిన ఖర్చులకు పొంతన లేదు. ఆరోగ్యాలకు భద్రత లేదు. రూపాయి దాచుకున్నా దానికి ఎప్పుడు రెక్కలొస్తాయో అర్థం కావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో మధ్య తరగతి ప్రజలు కూడా వంద గజాల స్థలం కొనుగోలు చేసుకోవానే ఆశను చంపుకొని బతుకుతున్నారు. ఈ జీవితం ఇంతే అని సర్ధుకుపోతున్నారు. అదే మధ్య తరగతి వ్యక్తికి ఒక వేళ వున్న భూమిని అమ్ముకోవాలంటే నష్టమే చూస్తున్నాడు. రియల్ వ్యాపారుల చేతుల్లో మోస పోతూనే వున్నాడు. భూముల ధరల్లో చిక్కుకుంటున్న మధ్య తరగతి జీవితం అతలా కుతలమైపోతోంది. . ఒకప్పుడు గ్రామాల్లో ఎంత పేదలైనా సరే ఎంతో కొంత భూమి వుండేది. అందులో ఓ చిన్న గుడిసె అయినా వుండేది. ఇప్పుడు అక్కడ కూడా ఇల్లు లేని వాళ్లు చాల మంది పెరిగిపోతున్నారు. పల్లెలు వదిలి పట్నం చేరిన వారి జీవితాలు మరీ దుర్భరంగా మారిపోతున్నాయి. జీవితమంతా బతుకు దెరువు కోసం వెళ్లి నగరాల్లో కిరాయిలకే వుంటున్న వాళ్లే నూటికి 90శాతం వుంటున్నారు. ఊళ్లో వున్న గుడిసె కూలిపోతుంటే కన్నీళ్లు పెట్టుకుంటుంటారు. భూమ్మీద తనకు గజం చోటు లేకుండాపోయిందా? అని తల్లడిల్లుతున్నారు. ఊళ్లో వుండి బతకలేరు.. వ్యవసాయ భూమి వున్న వాళ్లు తప్ప ఊళ్లో కూడా ఆ సామాన్యులు బతకలేరు. ఒక వేళ బతుకు దెరువు కోసం పట్నం వెళ్లి ఏదో కలీ నాలి చేసుకున్నా రూపాయి మిగలడం లేదు. పొదుపు చేసుకునే దిక్కు అసలేదు. అల్లికి అల్లి సున్నకు సున్నే మిగులుతోంది. పైగా నెల గడిచే సరికి అప్పులు చేయాల్సి వస్తోంది. వాటిని తీర్చలేక మనోవేధనకు గురి కావాల్సి వస్తోంది. కంటి నిండా నిద్ర, కడుపు నిండా తిండిలేని బతుకులు బతకాల్సి వస్తోంది. కూలి చేయడం ఎంత అవసరమో, అప్పు చేయక తప్పని పరిస్థితి కూడా అంతే అవసరమై పోతోంది. ఇలాంటి బతుకుల్లో కూడా రూపాయి రూపాయి మిగిల్చుకొని ఎవరైనా ఓ వంద గజాల భూమి కొనుక్కున్నా అది ఆదుకుంటున్న నమ్మకం లేదు. రియల్ వ్యాపారుల చేతుల్లో మోసం పోతూనే వుంటారు. కొనుక్కునేటప్పుడు అవసరమైనప్పుడు అమ్మి పెట్టే బాధ్యత నాదే అంటారు. అమ్ముకుందామంటే ఇప్పుడు మార్కెట్ లేదని చేతులెత్తేస్తుంటారు. మార్కెట్ అంతా డౌన్ అంటూ లేనిపోని లెక్కలు చెబుతుంటారు. రియల్ మాఫియా చేతుల్లో పేదవారి జీవితం జూదంలా మారిపోయింది. బతికినంత కాలం కష్టాలతోనే సరిపోతోంది. మన ఖర్మ ఇంతేనని బతకాల్సి వస్తోంది. భూమ్మిదకొచ్చింది కష్టాలు అనుభవించడానికేమో అని వైరాగ్యంలో కూరుకుపోయి బతకాల్సి వస్తోంది. ఎందుకంటే పేద వారికి మాయ చేయడం రాదు. మోసం పోవడం అలవాటు చేసుకున్నారు. అందుకే ఎదుగూబొదుగు లేని జీవితాలతోనే తనువు చాలిస్తున్నారు. పేదలంటే నాయకులకు ఎన్నికలప్పుడు ఎనలేని ప్రేమ. ఎన్నికలయ్యాకు వున్న గూడు కూడా లాక్కునేదాకా వదిలిపెట్టరు?? జై బోలో స్వతంత్ర భారత్‌కీ జై...







# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక

22 ND ANNIVERSARY

ఆదివారం 16-08-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 129 రూ॥ 6.00



# సప్తదారతో వికసిత్ భారత్‌కు బాట

ఎర్రకోట నుంచి ప్రధాని మోదీ పిలుపు.. స్వయంసమృద్ధితో ప్రపంచ నాయకత్వం దిశగా భారత్

●యువతకు ఏఐ నైపుణ్యాలు.. జనగణనలో కచ్చితమైన సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణాలు, అన్ని రంగాల్లో దూసుకుపోయే సామర్థ్యం భారత్‌కు ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై వరుసగా 13వసారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 2047 నాటికి వికసిత్ భారత్, స్వయంసమృద్ధి సాధించడమే లక్ష్యంగా 'సప్తధార' రోడ్‌మ్యాప్‌ను ప్రకటించారు.

### ఏడు రంగాలతో అభివృద్ధి పథం

తయారీ, వ్యవసాయం–ఆహార భద్రత, సాంకేతికత–ఆవిష్కరణలు, మౌలిక వసతులు, రక్షణ, హరిత ఇంధనం, భారత సాఫ్ట్ పవర్ అనే ఏడు రంగాలను దేశ భవిష్యత్తు ప్రగతికి చోదకశక్తులుగా మోదీ పేర్కొన్నారు. ప్రపంచ సరఫరా వ్యవస్థలో భారత్ కీలక భాగస్వామిగా ఎదగాలంటే నాణ్యత, ధర, భారీ స్థాయి ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని సూచించారు.

### యువతకు నైపుణ్య శిక్షణ

యువత కోసం కోటి మందికి ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ అందిస్తామని ప్రధాని ప్రకటించారు. పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించి పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తామని తెలిపారు. జనగణనలో యువత చురుగ్గా పాల్గొనాలని, ప్రతి ఒక్కరూ ఒకటి, రెండు గంటల సమయం కేటాయించి కచ్చితమైన సమాచారం అందించాలని కోరారు. జనాభా గణన వివరాల ఆధారంగానే భవిష్యత్ విధానాలు, సంక్షేమ పథకాలు రూపొందుతాయని వివరించారు.

### స్వయంసమృద్ధే లక్ష్యం

చిప్ తయారీ, సెమీకండక్టర్ రంగాల్లో భారత్ వేగంగా అడుగులు వేస్తోందని మోదీ తెలిపారు. దేశీయ తయారీకి ప్రతి భారతీయుడు మద్దతు ఇవ్వాలని కోరారు. రక్షణ రంగంలో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి స్వదేశీ ఉత్పత్తులను పెంచాలని అన్నారు. హరిత ఇంధనం, అణుఇంధనం, హైడ్రోజన్ రైలు, సౌర విద్యుత్ వంటి రంగాల్లో సాధిస్తున్న పురోగతిని వివరించారు.

భారత సాంస్కృతిక ప్రభావాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించేలా యోగా, హస్తకళలు, సినిమా, యానిమేషన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్, పర్యాటక రంగాలను సాఫ్ట్ పవర్‌లో భాగంగా అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు.

### ఎర్రకోటపై వందేమాతరం

స్వాతంత్ర్య వేడుకల్లో తొలిసారిగా పూర్తిస్థాయిలో 'వందేమాతరం' గీతాలాపన జరిగింది. అనంతరం జాతీయ గీతం ఆలపించగా.. వాయుసేన హెలికాప్టర్లు పూలవర్షం కురిపించాయి. అంతకుముందు రాజ్‌ఘాట్ వద్ద మహాత్మాగాంధీకి మోదీ నివాళులర్పించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు దేశ ప్రజలంతా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ప్రధాని పిలుపునిచ్చారు



●72 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ.. రైతు రుణమాఫీ, రైతు భరోసాతో సంక్షేమానికి పెద్దపీట

●ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు.. కృష్ణా

●గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదన్న సీఎం

# గోల్కొండ నుంచి తెలంగాణ ప్రగతి పథానికి భరోసా

●'తెలంగాణ రైజింగ్–2047' లక్ష్యంగా రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం

●గోల్కొండ కోటపై త్రివర్ణ పతాకం ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, నేటిధాత్రి:

ఉద్యోగ నియామకాలు, రైతు సంక్షేమం, విద్య–వైద్యం, మౌలిక వసతులు, పారిశ్రామిక అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ తెలంగాణను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గోల్కొండ కోటపై 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సీఎం.. ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ 32 నెలల కృషి ఫలితాలు ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నాయని, 'తెలంగాణ రైజింగ్–2047' లక్ష్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు.

### ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యం

ఉద్యోగ నియామకాలను ప్రభుత్వం అత్యంత కీలక బాధ్యతగా తీసుకుందని సీఎం వెల్లడించారు. ఇప్పటివరకు 72 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు పూర్తి చేశామని, గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3, గ్రూప్–4, మెగా డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టి అభ్యర్థులకు నియామక పత్రాలు అందించామని చెప్పారు. యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాల కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని, ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. త్వరలో తెలంగాణ వేదికగా యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్పోర్ట్స్--2026 నిర్వహిస్తామని తెలిపారు.

### రైతే రాష్ట్రానికి వెన్నెముక

రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్న నమ్మకంతో వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్ల పెట్టుబడి సాయం అందించామని, రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని తెలిపారు. సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని, ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రికార్డులు సృష్టించిందన్నారు.

కృష్ణా–గోదావరి జలాల్లో తెలంగాణ హక్కుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రతి నీటి బొట్టును సాధించి తీరుతామని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తామని అన్నారు. త్వరలో పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేసి నీరందిస్తామని వెల్లడించారు.

### వైద్యం.. విద్యకు పెద్దపీట

ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం తెలిపారు. నిమ్స్‌లో 2,000 పడకల కొత్త ఆసుపత్రి నిర్మాణంతో పాటు వరంగల్, సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మిస్తున్నామని చెప్పారు. కొత్తగా 8 మెడికల్ కళాశాలలు, 16 నర్సింగ్ కళాశాలలు, 28 పారామెడికల్ కళాశాలలను అందుబాటులోకి తెచ్చామని వివరించారు.

విద్యా సూచీలో తెలంగాణ 21వ స్థానం నుంచి 14వ స్థానానికి చేరిందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, వందకు పైగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని వెల్లడించారు.

### మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యం

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం అన్నారు. కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డలకు రూ.4,790 కోట్లు అందించామని, మహిళలను ఆర్టీసీ బస్సులకు యజమానులుగా చేస్తున్నామని తెలిపారు. 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని,రెండో విడత రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించామని చెప్పారు. కొత్తగా 2.50 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.

### పెట్టుబడులు.. ఉద్యోగావకాశాలకు ఊతం

టీఎస్ఐపాస్ ద్వారా రూ.1.95 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని, మరో 78 వేలకుపైగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయని సీఎం వెల్లడించారు. హైదరాబాద్‌లో ఇప్పటికే 355కుపైగా గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు పనిచేస్తున్నాయని, ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయని చెప్పారు. 2025–26లో ఐటీ ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లకు చేరాయని తెలిపారు.

### 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ

2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యం అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. 'తెలంగాణ రైజింగ్–2047' దిశగా ప్రతి ఒక్కరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని చెప్పారు.

### గోల్కొండలో తొలిసారి పూర్తిస్థాయి వందేమాతరం

గోల్కొండ కోటలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా తొలిసారిగా పూర్తిస్థాయి వందేమాతర గీతాలాపన జరిగింది. కోట ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వ విలువలతో నవభారత నిర్మాణంలో ప్రతి పౌరుడు కర్తవ్యనిష్ఠతో ముందుకు సాగాలని సీఎం పిలుపునిచ్చారు.

# ఎర్రకోట వేడుకలకు దూరంగా రాహుల్.. ఖర్గే

–సీటింగ్, ప్రొటోకాల్‌పై కాంగ్రెస్ అభ్యంతరాలు.. వరుసగా రెండోసారి గైర్హాజరు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:

దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే హాజరుకాలేదు. ఎర్రకోటపై ప్రధాని మోదీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కార్యక్రమానికి వీరు వరుసగా రెండోసారి దూరంగా ఉన్నారు. గతంలో సీటింగ్, ఇతర ప్రొటోకాల్ అంశాలు తమ పదవులకు అనుగుణంగా లేవని కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే ఈసారి కూడా వారు వేడుకలకు హాజరుకాలేదని సమాచారం

## ఆర్టికల్ 370 రద్దు కాకుంటే పీవోకే మనతో కలిసేది: సీఎం ఒమర్ అబ్దుల్లా



శ్రీనగర్, నేటిధాత్రి:

2019లో ఆర్టికల్ 370, ప్రత్యేక రాష్ట్ర హోదాను రద్దు చేయకపోయి ఉంటే.. ఈపాటికి పీవోకే ప్రజలే జమ్ముకశ్మీర్‌లో విలీనం కావాలని కోరుతూ స్వయంగా ఉద్యమించేవారని సీఎం ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శ్రీనగర్‌లో ఆయన ప్రసంగించారు.

పీవోకేలో హక్కుల కోసం పోరాడుతున్న వారిపై జరుగుతున్న పరిణామాలు, ప్రాణనష్టం తనను తీవ్రంగా బాధిస్తున్నాయని ఒమర్ ఆవేదన వ్యక్తం చేశారు. 1947లో భారత సైన్యం రాకముందే స్థానిక కశ్మీరీలే పాక్ ఆక్రమణదారులను ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. అసెంబ్లీలో ఖాళీగా ఉన్న పీవోకే స్థానాలు భవిష్యత్తులో భర్తీ అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర హోదా పునరుద్ధరణకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు.

కాగా, స్వాతంత్ర్య దినోత్సవం వంటి జాతీయ వేదికను రాజకీయ వ్యాఖ్యలకు ఉపయోగించడం బాధ్యతారాహిత్యమని బీజేపీ నేత, ప్రతిపక్ష నాయకుడు సునీల్ శర్మ ఒమర్ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపట్టారు.

# సీఎం రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం
# 'స్వాతంత్ర్య దినోత్సవం నాడు పచ్చి అబద్ధాలు'

సిద్దిపేట, నేటిధాత్రి:

సంగారెడ్డి సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున మహనీయులను స్మరించుకోవాల్సింది పోయి, అభివృద్ధి పనుల గురించి మాట్లాడకుండా చిల్లర మాటలతో పచ్చి అబద్ధాలు ఆడటం సిగ్గుచేటని మండిపడ్డారు. శనివారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

### రుణమాఫీపై నా సవాల్‌కు సిద్ధమా?

రేవంత్‌రెడ్డి 4:20 గంటలకు ప్రసంగం ప్రారంభించి 420 అబద్ధాలు చెప్పారని హరీశ్‌రావు విమర్శించారు. దేవుడి మీద ఒట్టు పెట్టి రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని మోసం చేశారని, అసెంబ్లీలో రూ.35 వేల కోట్లు అని చెప్పి తీరా ఇచ్చింది రూ.20 వేల కోట్లేనని ఆరోపించారు. గన్‌మెన్లు లేకుండా సీఎం తన సొంత ఊరికి రావాలని, అక్కడ వంద శాతం రుణమాఫీ జరిగినట్లు నిరూపిస్తే తాను వెంటనే రాజీనామా చేస్తానని, లేకపోతే సీఎం రాజీనామా చేస్తారా అని సవాల్ విసిరారు.




### రైతులు, నిరుద్యోగులను ఎగ్గొట్టిన కాంగ్రెస్

కేసీఆర్ పాలనతో పోలిస్తే గత రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.15,000 కోట్ల రైతుబంధును ఎగ్గొట్టిందని ఆరోపించారు. అసెంబ్లీలో కేవలం 16 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చామని చెప్పిన ప్రభుత్వం, బహిరంగ సభల్లో 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని పచ్చి అబద్ధాలు చెబుతోందన్నారు. 30 లక్షల మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను నిలిపివేశారని ధ్వజమెత్తారు.

### తాగునీటి సమస్యలు మరియు చట్టపరమైన చర్యలు

సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులను మూలకు పడేసి, సింగూరును ఖాళీ చేసి ప్రజలను తాగునీటికి అల్లలాడిస్తున్నారని విమర్శించారు. రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చకు సిద్ధమైతే వెంటనే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని, పరువు నష్టం కలిగించే ఆరోపణలు చేస్తే చట్టపరంగా దావా వేస్తానని హరీశ్‌రావు హెచ్చరించారు.

# చేతిలో జాతీయ జెండా.. గుండెల్లో అభివృద్ధి ఎజెండా



●అమరావతిలో తొలిసారి 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.. సీఎం చంద్రబాబు జెండా ఆవిష్కరణ

●2047 నాటికి వికసిత్ భారత్ – స్వర్ణాంధ్ర లక్ష్యంగా ముందుకు సాగుదాం

●స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు అభివృద్ధితోనే నిజమైన నివాళి

●పోలీసు, ఎన్సీసీ, సీఆర్పీఎఫ్ దళాల మార్చ్‌పాస్ట్ ఆకట్టుకుంది

అమరావతి, నేటిధాత్రి:

రాజధాని అమరావతిలో తొలిసారిగా నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాయపూడి పరేడ్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో పోలీసు దళాల గౌరవ వందనాన్ని స్వీకరించిన ఆయన, 2047 నాటికి వికసిత్ భారత్ –స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "దేశం నాకు ఏమిచ్చింది కాదు.. దేశానికి నేను ఏమి చేయగలను అనేదే ప్రతి భారతీయుడి ఆలోచన కావాలి" అని అన్నారు.



# ఎర్రకోటలో వేడుకలకు హాజరైన బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు కుటుంబం



ఢిల్లీ, నేటిధాత్రి:


స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని ఐతిహాసిక ఎర్రకోట మైదానంలో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు. తమ సతీమణి విజయలక్ష్మి, కుమార్తె డాక్టర్ గంగుల గంగాభవానిలతో కలిసి ఆయన ఈ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే ఘట్టాన్ని, అనంతరం త్రివిధ దళాల గౌరవ వందనాన్ని ఆయన ఆసీనులై తిలకించారు. దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఎంపీ వద్దిరాజు తెలిపారు.

# 26 మంది ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు అందజేసిన కేటీఆర్..

హైదరాబాద్, నేటిధాత్రి:

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్‌లో పనిచేస్తున్న 26 మంది ఉద్యోగులను శాలువాలతో సత్కరించి, రూ. 5 లక్షల చొప్పున హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మన కేంద్రకార్యాలయంలో 26 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. దీంతోపాటు జిల్లా ఆఫీసుల్లో పనిచేసేవాళ్లకు నెక్స్ట్ ఇద్దాం. మా తమ్ముడు తలసాని సాయి కిరణ్ ఆలోచన ఇది. మనం ఏం చేద్దాం అని నేను, చంద్రశేఖర్ రెడ్డి ఆలోచిస్తున్నప్పుడు తమ్ముడు సాయి కిరణ్ అక్కడే ఉన్నాడు. అన్నా ఉద్యోగులకు మంచి బట్టలు పెట్టి, ఇన్సూరెన్స్ ఇస్తే బాగుంటదనే ఒక మంచి కార్యక్రమం గురించి



చెప్పాడు. నాకు చెప్పడమే కాకుండా ఈ కార్యక్రమానికి మొత్తం సూత్రధారిగా వ్యవహారం చేశాడు. ఇంత మంచి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టాలని చెప్పిన సాయి కిరణ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఏడాదిలో 87 కోట్ల ఉచిత ప్రయాణాలు

●రోజుకు 24 లక్షల మంది మహిళల వినియోగం

●డ్వాక్రా, నేతన్న సేవలో, విద్యార్థినులకు పథకం ఊతం



అమరావతి, నేటిధాత్రి:

మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం 'స్త్రీశక్తి'కి ఏడాది పూర్తయిన సందర్భంగా సీఎం చంద్రబాబు మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించారు. పథకం ద్వారా కుటుంబాలకు ఆర్థిక ఊరట కలిగిందని మహిళలు వెల్లడించారు. ఇప్పటివరకు 87 కోట్ల ప్రయాణాలు నమోదయ్యాయని ప్రభుత్వం తెలిపింది.


# సీఎం రాకతో పరకాల పట్టణంలో కొత్త పనులు



సిద్ధమవుతున్న సభా ప్రాంగణం



డివైడర్ల మధ్యలో నూతన మొక్కలను నాటుతున్న సిబ్బంది



విద్యుత్ వైర్ల మరమ్మత్తులు చేపడుతున్న సిబ్బంది

## ముస్తాబవుతున్న పరకాల..పనుల్లో అధికారుల బిజీ

పరకాల,నేటిధాత్రి:

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో పరకాల పట్టణంలో అభివృద్ధి,సుందరీకరణ కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయి.సీఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టారు.ప్రధాన రహదారులు,కూడళ్లు,డివైడర్లు,విద్యుత్ వ్యవస్థ,పారిశుధ్య నిర్వహణతో పాటు సభా ప్రాంగణం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.సీఎం పాల్గొనే సభ కోసం భారీ టెంట్లను ఏర్పాటు చేసి,వేదిక పరిసరాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారు.ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా బ్యారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రాంగణాన్ని చదును చేసి అవసరమైన పనులు చేపడుతున్నారు.వివిధ శాఖల సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలను పూర్తి చేసేందుకు క్షేత్రస్థాయిలో నిమగ్నమయ్యారు.

### డివైడర్లకు వచ్చిన పచ్చదనం

పట్టణంలోని ప్రధాన రహదారుల డివైడర్లలో కొత్త మొక్కలను నాటుతున్నారు.ఇప్పటికే ఉన్న పచ్చదనానికి మరింత జోడిస్తూ రహదారుల మధ్య భాగాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు.మొక్కల పెంపకంతో పట్టణానికి అందం చేకూరడంతో పాటు వాహనదారులు,ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకుంటున్నారు.

### విద్యుత్ వ్యవస్థకు మరమ్మతులు

ప్రధాన మార్గాల వెంట ఉన్న విద్యుత్ వైర్లను సరిచేసే పనులు కొనసాగుతున్నాయి.వదులుగా ఉన్న కేబుళ్లు,స్తంభాల వద్ద లోపాలు,అవసరమైన మరమ్మతులను విద్యుత్ సిబ్బంది పూర్తి చేస్తున్నారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నారు.

### పారిశుధ్యానికి ప్రాధాన్యం

పట్టణ పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.సభా ప్రాంగణం,ప్రధాన రహదారులు,కూడళ్లు,పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు.రోడ్లపై చెత్తాచెదారం కనిపించకుండా తొలగిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచుతున్నారు.పారిశుధ్య కార్మికులను ఆయా ప్రాంతాల్లో అప్రమత్తం చేసి నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నారు.

### పెండింగ్ పనులకు కదలిక

సీఎం పర్యటన నేపథ్యంలో పరకాలలో చాలాకాలంగా నత్తనడకన సాగుతున్న కొన్ని అభివృద్ధి,సుందరీకరణ పనులకు వేగం పెరిగిందనే అభిప్రాయం స్థానికుల్లో వ్యక్తమవుతోంది.పర్యటన పూర్తయిన అనంతరం కూడా ప్రస్తుతం చేపట్టిన కార్యక్రమాలను కొనసాగించి పట్టణానికి శాశ్వత ప్రయోజనం కలిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.పచ్చదనం,పరిశుభ్రతతో పాటు మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా పరకాలకు మరింత ఆకర్షణీయమైన రూపం తీసుకురావాలని స్థానికులు ఆశిస్తున్నారు.మొత్తంగా సీఎం పర్యటన సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న మార్పులు ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

# సింగిల్ ఇంజిన్‌తో మోత మోగించలేదా.. డబుల్ ఇంజిన్‌పై కేటీఆర్ సెటైర్లు



హైదరాబాద్, నేటిధాత్రి:

డబుల్ ఇంజిన్ అని కేంద్ర పాలకులు డబ్బా కొడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణలోని సింగిల్ ఇంజిన్ మోత మోగించలేదా అని ప్రశ్నించారు. తెలంగాణ కన్నా మెరుగ్గా పనిచేసిన డబుల్ ఇంజిన్ రాష్ట్రం ఉందా అని అడిగారు. దేశంలోని 28 ఇంజిన్లు పోటీపడి ఉరికితే బాగుపడమా అని ప్రశ్నించారు.

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ మెట్రోకు కేంద్రం ఎందుకు పర్మిషన్ ఇవ్వదని కేటీఆర్ ప్రశ్నించారు. ఎలక్షన్లు ఎక్కడుంటే అక్కడ మాత్రం మెట్రోలు ఇస్తున్నారని తెలిపారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ ఎక్కడుందని అడిగారు. మీతో అంటకాగని రాష్ట్రాలపై కక్షగట్టడమేనా మీ వికాసం అని ప్రశ్నించారు. మనకన్నా చిన్న దేశాలు ఎక్కడికో దూసుకెళ్లాయని చెప్పారు. మనం మాత్రం కులమతాల కొట్లాటల్లోనే ఉన్నామని అన్నారు. ఎన్నికలు రాగానే దేవుళ్ల పేర్లు చెప్పడం, అక్షింతలు పంచడం చేస్తున్నారని విమర్శించారు. పక్కా మళ్లీ తెలంగాణ పట్టాలు ఎక్కుతుందని ధీమా వ్యక్తం చేశారు.

దేశం బాగుపడాలంటే ఆ మార్పు మన ఇంటి నుంచే మొదలవ్వాలని కేటీఆర్ అన్నారు. జాతి నిర్మాణంలో తెలంగాణ పాత్ర పెద్దది అని కేటీఆర్ తెలిపారు. జీడీపీలో 5.2 శాతం వాటా మన తెలంగాణదే అని పేర్కొన్నారు. దేశాన్ని సాదుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అని చెప్పారు. ఇవాళ ఉన్న సన్నాసులకు తెలివి లేదు అని విమర్శించారు. దివాళా తీసిందని కూతలు కూస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ మళ్లీ పట్టాలెక్కాలంటే సమర్థ నాయకుడు రావాలన్నారు. ప్రజలందరూ ప్రేమించే నాయకుడు కేసీఆర్ అని అన్నారు. రాబోయే రెండేళ్లు గట్టిగా పనిచేద్దాం.. ఎక్కడ సమస్య ఉంటే అక్కడ వాలిపోదామని పేర్కొన్నారు. జిల్లాలు, నియోజకవర్గాల్లో యాక్టివిటీ పెంచుదామని చెప్పారు.

### 18 గంటలు ఎందుకు పనిచేస్తున్నావు.. అంబానీ కంటే గొప్ప ఫ్యామిలీ అవ్వాలనా..


18 గంటలు పనిచేస్తున్నానని రేవంత్ రెడ్డి గొప్పలు చెబుతున్నాడని కేటీఆర్ అన్నారు. తమ్ముళ్లకు భూములు ఎట్లా దోచిపెట్టాలని పనిచేస్తున్నావా అని ప్రశ్నించారు. అంబానీ కన్నా గొప్పగా నీకుటుంబాన్ని తయారుచేసుకుంటావా అని అడిగారు. మోసపోతే గోసపడతారని కేసీఆర్ అనాడే చెప్పారని తెలిపారు. రైతులకు యూరియా ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. యూరియా కావాలంటే లైన్‌లో నిలబడే పరిస్థితి వచ్చిందన్నారు.






# ముస్తాబైన మ్యూజికల్ గార్డెన్

- నేటి నుంచే కాకతీయ మ్యూజికల్ గార్డెన్ సందర్శకులకు అందుబాటులో
- పెద్దలకు రూ.50.. పిల్లలకు రూ.20 ఎంట్రీ టికెట్ ధర






వరంగల్, నేటిధాత్రి:

కాకతీయ మ్యూజికల్ గార్డెన్ శనివారం (ఆగస్టు 15) నుంచి ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ మేరకు హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 6 నుంచి 9 గంటల వరకు వాకర్లకు గార్డెన్‌లోకి అనుమతి ఉంటుంది.

ఉదయం 10 నుంచి రాత్రి 8 గంటల వరకు సాధారణ సందర్శకులు గార్డెన్‌ను సందర్శిం చవచ్చు. గార్డెన్ నిర్వహణ, సౌకర్యాల పరిరక్షణ కోసం పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.20 చొప్పున కనీస ప్రవేశ రుసుము వసూలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

### ఆకట్టుకున్న వాటర్ షో

కాకతీయ మ్యూజికల్ గార్డెన్‌లో నిర్వహించిన వాటర్ షో సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. వాటర్ డ్యాన్స్‌లో తొలుత కాకతీయుల చరిత్రను ప్రదర్శిస్తూ, అనంతరం కొన్ని సినిమా పాటలను రెయిన్ డ్యాన్స్‌కు అనుగుణంగా కంపోజ్ చేసి ప్రదర్శించారు. దీంతో అక్కడికి వచ్చిన సందర్శకులు ఉత్సాహంగా కార్యక్రమాన్ని ఆస్వాదించారు. ప్రతిరోజూ సాయంత్రం 7.30 గంటలకు మల్టీమీడియా (మ్యూజికల్) షో నిర్వహిం చనున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి గార్డెన్‌ను సందర్శించి ఆహ్లాదకర వాతావరణాన్ని,వినోద కార్యక్రమాలను ఆస్వాదించాలని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ కోరారు. ఈ కార్యక్రమంలో కూడా అధికారి అజిత్‌రెడ్డి, ఏఈలు వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

వరంగల్, నేటిధాత్రి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం వరంగల్ జిల్లాలో శనివారం నిర్వహించారు. జిల్లాలోని 13 మండలాలకు చెందిన ఎంపిక చేసిన లబ్ధిదారులకు మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 13 మండలాల్లో 2,96,929 రేషన్ కార్డులు ఉండగా, ఇందులో 2,96,029 కార్డులు ముద్రణ పూర్తయినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 519 రేషన్ దుకాణాలు ఉన్నాయని పేర్కొన్నారు. కొత్తగా సుమారు 29 వేల రేషన్ కార్డులు మంజూరైనట్లు వెల్లడించారు.





### క్యూ ఆర్ కోడ్‌తో రేషన్ సరుకులు

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు మరింత సులభంగా రేషన్ సరుకులు అందించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కార్డులోని క్యూ ఆర్ కోడ్ ద్వారా రేషన్ సరుకులు పొందే అవకాశం ఉంటుందన్నారు. రేషన్ సరుకుల పంపిణీకి సంబంధించిన వివరాలను ప్రజలు రేషన్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి నెలకు 5 కిలోల చొప్పున బియ్యం అందిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఒక్కొక్కరికి కిలో చొప్పున అందిస్తూ మొత్తం 6 కిలోల బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. మూడు నెలలకు సంబంధించిన బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేసే విధానంపై కూడా వివరించారు. రేషన్ కార్డుదారులకు చక్కెరను కూడా అందించాలని కోరినట్లు తెలిపారు.

### నిరుపేదలకు సన్నబియ్యం

మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో రేషన్ పుస్తకాలు తీసుకెళ్లి సరుకులు పొందే పరిస్థితి ఉండేదని, ఆ విధానంలో అర్హులైన నిరుపేదలకు పూర్తిస్థాయిలో ప్రయోజనం అందేది కాదన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు సన్నబియ్యం అందించాలన్న ముఖ్యమంత్రి ఆలోచనను అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఒక్క బియ్యం గింజ కూడా వృథా కాకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ అందేలా స్మార్ట్ కార్డులను సిద్ధం చేశామని తెలిపారు. అంత్యోదయ కార్డుదారులకు 35 కిలోల బియ్యం అందిస్తున్నట్లు చెప్పారు. ఆహార భద్రత కార్డు పొందేందుకు పట్టణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.2 లక్షల్లోపు ఉండాలనే నిబంధన ఉందన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

### మహిళల అభివృద్ధితో కుటుంబాభివృద్ధి?

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబం కూడా అభివృద్ధి చెందుతుందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మహిళలకు ప్రభుత్వం వడ్డీలేని రుణాలు అందిస్తోందని, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### 17,200 మంది రేషన్ డీలర్లు

రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 17,200 మంది రేషన్ డీలర్లు ఉన్నారని తెలిపారు. సుమారు 9 లక్షల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని, 87 శాతం మంది డీలర్లు ప్రతి నెలా బియ్యం పంపిణీ చేస్తున్నారని వివరించారు.



### తొలిసారి రేషన్ కార్డు

ఖానాపూర్ మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన స్వాతి మాట్లాడుతూ తనకు తొలిసారిగా రేషన్ కార్డు మంజూరైందని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అదనపు కలెక్టర్ బి. సంధ్యారాణి, ఆర్డీవో సుమ, కిలా వరంగల్, గీసుకొండ తహసీల్దార్లు శ్రీకాంత్, ఇక్బాల్, రియాజ్, గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్లు, రేషన్ డీలర్లు మంద మహేందర్, చందు,, అధికారులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# కార్డన్ సెర్చ్..పేదల కాలనీలకే పరిమితమా?

## పోలీసుల తనిఖీలు మంచిదే.. మరి పెద్దల కాలనీల మాటేమిటి?





వరంగల్, నేటిధాత్రి:

ఆగస్టు 15 ప్రత్యేక కథనం

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశమంతా "చట్టం ముందు అందరూ సమానమే" అనే రాజ్యాంగ స్ఫూర్తిని గుర్తు చేసుకుంటోంది. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం. నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు నిర్వహించే కార్డన్ సెర్చ్‌లు స్వాగతించాల్సిందే. అయితే.. తనిఖీల తీరుపై ప్రజల మనసులో మెదులుతున్న కొన్ని ప్రశ్నలకు సమాధానం అవసరం.

### పుప్పాలగుట్టలో తనిఖీలు..

మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన కార్డన్ సెర్చ్‌లో పత్రాలు లేని ఆటోలు, ద్విచక్రవాహనాలను గుర్తించడం, అనుమానాస్పద వ్యక్తుల వివరాలను పరిశీలించడం అభినందనీయమే. నిబంధనలు ఉల్లంఘించే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం పోలీసుల బాధ్యత కూడా. కానీ.. కార్డన్ సెర్చ్ అంటే పేదలు నివసించే కాలనీలకే పరిమితమా? అన్న ప్రశ్న ఇప్పుడు చర్చకు వస్తోంది.



### పెద్దల కాలనీల్లో పరిస్థితేమిటి?

నగరంలో మధ్యతరగతి, సంపన్నులు నివసించే పెద్ద పెద్ద కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్ సముదాయాలు ఉన్నాయి. అక్కడా వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. నిబంధనలు ఉల్లంఘించే వాహనాలు ఉండొచ్చు.. అనుమానాస్పద వ్యక్తుల సంచారం ఉండొచ్చు.

మరి ఆయా ప్రాంతాల్లోనూ ఇదే స్థాయిలో తనిఖీలు జరుగుతున్నాయా? అన్నదే ప్రశ్న.

### ప్రాంతం చూస్తారా?.. నిబంధనలు చూస్తారా?

పోలీసుల తనిఖీలకు నేరాల తీవ్రత, స్థానిక పరిస్థితులు, అందుబాటులో ఉన్న సమాచారం వంటి అంశాలు ప్రాతిపదిక కావచ్చు. కానీ ఒక ప్రాంతంలో తరచూ కార్డన్ సెర్చ్‌లు నిర్వహిస్తూ.. మరో ప్రాంతంలో అదే స్థాయి తనిఖీలు కనిపించకపోతే ప్రజల్లో సందేహాలు కలగడం సహజం.

పత్రాలు లేని వాహనం పేదవాడిదైనా తప్పే.. ధనికుడిదైనా తప్పే.

చట్టాన్ని ఉల్లంఘించిన వ్యక్తి ఎవరైనా.. చర్య మాత్రం ఒకేలా ఉండాలి.

అదే చట్టంపై ప్రజలకు నమ్మకాన్ని పెంచుతుంది.

### పేదల ఇళ్ల తలుపులే ఎందుకు?

పేదలు నివసించే కాలనీల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించడాన్ని తప్పుపట్టడం కాదు. కానీ పదేపదే అదే ప్రాంతాల్లో తనిఖీలు జరిగితే అక్కడి ప్రజల్లో "మా ప్రాంతానికే ఎందుకు?" అనే భావన కలగకూడదు.

అదే సమయంలో సంపన్నులు నివసించే ప్రాంతాల్లో తనిఖీలు కనిపించకపోతే.. "చట్టం అందరికీ సమానమేనా?" అనే ప్రశ్నకు తావిస్తుంది.

కార్డన్ సెర్చ్ ఉద్దేశం ఏ వర్గాన్నీ లక్ష్యంగా చేసుకోవడం కాదు. నేరాలను అరికట్టడం.. ప్రజలకు భద్రత కల్పించడం.

### స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఓ ఆలోచన..

స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా.. రాజ్యాంగం మనకు అందించిన గొప్ప హామీల్లో సమానత్వం ఒకటి. చట్టం ముందు పేద, ధనిక అనే తేడా ఉండకూడదు. అందుకే కార్డన్ సెర్చ్‌లు కూడా ఒక వర్గానికే పరిమితమైనవిగా కనిపించకూడదు. అవసరమైతే పేదల కాలనీల్లోనే కాదు.. సంపన్నులు నివసించే ప్రాంతాల్లోనూ, గేటెడ్ కమ్యూనిటీల్లోనూ నిబంధనల మేరకు తనిఖీలు జరగాలి.

పేదల గుడిసె తలుపు తట్టే పోలీసు.. అవసరమైతే పెద్దల గేటు కూడా తట్టాలి!

ఇది ఎవరికీ వ్యతిరేకం కాదు.

ఇది చట్టానికి అనుకూలం.

పోలీసులపై విమర్శ చేయడం ఈ కథనం ఉద్దేశం కాదు. పోలీసులు మరింత పారదర్శకంగా, సమానంగా వ్యవహరించాలనే ప్రజల ఆకాంక్షను ముందుకు తీసుకురావడమే ఉద్దేశం.

ప్రశ్న ఒక్కటే.. సమాధానం కావాలి!

కార్డన్ సెర్చ్ ప్రాంతాన్ని చూసి జరుగుతుందా?

లేక నిబంధనలను చూసి జరుగుతుందా?

స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన ప్రశ్న ఇదే.

చట్టం ముందు అందరూ సమానమే అయితే..

పోలీసుల తనిఖీల్లోనూ ఆ సమానత్వం కనిపించాలి.

సమానత్వం మాటల్లో కాదు.. ఆచరణలో కనిపించినప్పుడే స్వాతంత్ర్య స్ఫూర్తికి సార్థకత.

కేజీఆర్, నేటిధాత్రి

# హుందాతనం కోల్పోతున్న రాహుల్ !

డెస్క్, నేటిధాత్రి:

రాజకీయాల్లో హుందాతనం అవసరం. సమయానుకూలంగా మంచిగా మాట్లాడేలా వ్యవహరించాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. అందులోనూ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తికి ఇవన్నీ అవసరం. ప్రతిపక్ష నేతగా సమర్థత ఉంటేనే రాణిస్తారు. అధికారంలో ఉన్నప్పుడు ఎలాగైనా చెల్లుతుంది. కానీ ప్రతిపక్షనేతగా రాణించాలంటే ప్రజల్లో తన వ్యక్తిత్వం కూడా పెంచుకోవాల్సి ఉంటుంది. మాటలు, చేతలు అన్నీ హుందాగా ఉండేలా చూసుకోవాల్సి ఉంటుంది. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ ఈ మధ్య మరీ దిగజారి పోయారు. మాటల్లో హుందాతనం లేదు. చేతల్లో అంతకన్నా లేకుండా పోయింది. సర్కస్‌లో జోకర్‌లా, డ్రామాల్లో విదూషకుడిలా ఆయన ప్రవర్తిస్తున్న తీరు జుగుప్స కలిగిస్తోంది. లోక్‌సభలో మాట్లాడాల్సిన సమయంలో మాట్లాడరు. మాట్లాడితే పస ఉండడం లేదు. సమస్యలపై అవగాహన ఉండడం లేదు. విషయంపై పట్టు ఉండడం లేదు. ఇవన్నీ కలగలిపి రాహుల్ గాంధీ విపక్ష నేతగా పూర్తిగా విఫలం అవుతూ వస్తున్నారు. ఇటీవల వరుసగా పార్లమెంట్ సమావేశాలు దెబ్బతినడానికి ప్రధాన కారణం కూడా రాహుల్ అన్న విషయం మరచిపోరాదు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన ఎంతగా దిగజారిపోయారో అనడానికి నిదర్శనంగా నిలిచాయి. ఆలింగనాలే ప్రధాన మంత్రి మోదీ విదేశీ దౌత్యం అంటూ... లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు..ఆయన ఆహార్యం సామాన్యులకు కూడా వెగటు పుట్టించేలా ఉన్నాయి. అహంకారం హద్దులు దాటి రాహుల్ నోరుజారుతున్నారనడానికి ఇంతకన్నా నిదర్శం అక్కర్లేదు. ఇది ఓ రకంగా భారత ప్రతిష్ఠను దిగజార్చేలా ఉంది. ఇలాంటి ప్రతిపక్ష నేతను గతంలో ఎప్పుడూ చూడలేదని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ నిజం. ఎందుకంటే భారత దౌత్యంపై రాహుల్ చేసినవి దిగజారుడు వ్యాఖ్యలు చూశాక ఇలాంటి ప్రతిపక్ష నేత ఉన్నందుకు దేశ ప్రజలు సిగ్గుపడాలి. ఆయన ప్రవర్తన ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. రాహుల్ వ్యాఖ్యలు విదేశాల్లో భారత్ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్నాయి. ఎందుకంటే రాహుల్ అహంకారంతో చేసిన వ్యాఖ్యలు వ్యవహరించిన తీరు పిచ్చిగా మారుతోందనడానికి చెప్పడానికి సిగ్గుపడాల్సిన పనిలేదు. భావి భారత ప్రధాని అని కాంగ్రెస్ శ్రేణులంతా పొగడుతున్న వేళ..ఆయన భాషను, ఆహార్యాన్ని చూస్తుంటే..ఇతనూ ఒక నేతేనా అన్న సందేహం కలుగక మానదు. ఇలాంటి వారిచేతిలో భారత్ పదిలంగా ఉండగలదా అన్న భయం కలుగుతోంది. భారతదేశాన్ని నడపడానికి సుదీర్ఘ అనుభవం కావాలి. పనికిమాలిన నాటకాలు కాదు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని జోకర్లని పిలవడం, మోడీని, అమిత్ షాలను కట్టగట్టి తిట్టడం పరిధికి మించిన విషయం. రాహుల్ వాడుతోన్న భాష మూర్ఖత్వాన్ని, నిరాశను తెలిజేస్తున్నాయి. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. అలాగే విదేశాల్లో వివిధ నేతలతో మోడీ ఆలింగనాలపైనా కువ్యాఖ్యలు చేశారు. నిజానికి ఓ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తి విదేశీ నాయకులపై రాజకీయ వ్యాఖ్యలు చేసేటప్పుడు గౌరవప్రదమైన వైఖరి ప్రదర్శించాల్సి ఉంటుంది. తానొక విపక్షనేతను అన్నది మరచి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన దిగజారుడు రాజకీయాలకు పారాకాష్టగా చూడాలి. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర తరవాత ఆయన నాయకత్వం పట్ల ప్రజల్లో కొంత విశ్వసనీయతను పెంపొందించిందనడంలో సందేహం లేదు. ఆ యాత్రతో ఆయన ప్రజల మనిషిగా మారడానికి తపించారు. అయితే సార్వత్రిక ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌ను మళ్లీ ఒక కుటుంబ వ్యవస్థగా మార్చేయడంతో భారత్ జోడో యాత్ర నాటి ఆదర్శం లేకుండా పోయింది. ఇప్పుడు జన్‌జి అంటూ మాట్లాడుతున్న రాహుల్ వారికి పార్టీలో అవకాశం ఇవ్వలేక పోయారు. ప్రియాంకగాంధీని వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నిక చేయించుకున్నారు ప్రధానమంత్రి పదవి విషయంలో నరేంద్ర మోదీతో పోలిస్తే .. రాహుల్‌లో క్రమశిక్షణ, హుందాతనం, విద్యార్హతలు, నాయకత్వ నైపుణ్యాలు ఎక్కడా కనిపించవు. సమయానుకూలంగా ఏదో ఓ సమస్యపై మాట్లాడడం, విదేశాలకు చెక్కేయడం అలవాటు చేసుకున్నారు. అక్కడా భారత పరువు పోయేలా మాట్లాడడం కూడా అలవాటు చేసుకున్నారు. 'ఓటు చోరీ'పై ఇలాగే చేశారు. ప్రతిపక్ష నేతగా ప్రధాని కన్నా ఎక్కువ కష్టపడాలి. ఎక్కువగా కృషి చేయాలి. యూపీఏ అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో రాహుల్ మంత్రిపదవిని చేపట్టేందుకు అంగీకరించలేదు. దీంతో ఆయనకు అధికారంలో ఉండడం ఎలా అన్నది కూడా తెలియదు. ప్రస్తుత కల్లోల అంతర్జాతీయ పరిస్థితులలో ఈ సువిశాల దేశానికి ప్రభావశీల ప్రధానమంత్రి కాగలరని భారతీయ ఓటర్లు మాత్రం ఎలా నమ్ముతారు. గతంలో చేసిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోలేని రాహుల్, ఇప్పటికీ పదేపదే అవే తప్పులు చేయడంతో పాటు, రాజకీయ హుందాను కోల్పోతున్నారు. 2019లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్ నిర్వహించిన 'చౌకీదార్ చోర్' ప్రచారం ఘోరంగా విఫలమవడమే కాకుండా కాంగ్రెస్‌నే ఎదురు దెబ్బతీసింది. అయినప్పటికీ పాలనా వైఫల్యాలు లేదా తన సొంత పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్ఠం చేయడంపై దృష్టి పెట్టకుండా ప్రధాన మంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడం ద్వారా మరింతగా దిగజారిన నేతగా ప్రజల్లో చులకన భావం మూటకట్టుకుంటున్నారు. ఇలాంటి వ్యక్తి నిజసానికి ప్రతిపక్ష నేతగా కూడా పనికిరాడు. ఇక ప్రధానిగా కావాలనుకంటున్న ఇతనికి వందిమాగధులు చేస్తున్న పొగడ్తలతో ఉబ్బిపోవడం తప్ప మరోటి తెలియడం లేదు. స్వయం ప్రకటితంగా ఇక తానే భావి ప్రధాని అనుకోవడంతో వచ్చిన మానసిక వైకల్యంగా చూడాలి. వీటిని అధిగమించితే తప్ప సమర్థనేతగా రాహుల్ రాణించడం కష్టం.






# Growing demand in districts for a HYDRA-like agency

- Encroachments rampant in Karimnagar, Warangal, and Khammam districts
- Representatives submit memorandum to HYDRA Commissioner




## Collusion by Officials

When a Public Interest Litigation (PIL) or a lawsuit is filed in court, revenue or municipal officials are required to submit a 'counter-affidavit' on behalf of the government. The land mafia manages local officials through bribes, ensuring that the arguments presented on the government's behalf are weak or that the affidavits filed contain incorrect information. Consequently, the court fails to receive accurate information, leading to verdicts that favor the encroachers. In one such case involving the handing over of forest lands to private individuals, the Supreme Court expressed strong dissatisfaction with the conduct of Telangana government officials and imposed a fine. It often takes years for the main case to reach a final resolution in court. The land mafia engages top lawyers to secure immediate 'stay' or 'status quo' orders from the court by citing technical grounds. As long as such an order remains in effect, officials cannot demolish the illegal construction. During this window, the mafia sells the land to others and washes its hands of the matter. They rapidly convert disputed land into plots and sell them to unsuspecting buyers. While a Public Interest Litigation (PIL) is pending, they highlight the humanitarian aspect—arguing that hundreds of poor or innocent people have purchased homes there and cannot simply be left homeless—to secure favourable orders for regularizing the structures. It is the combination of political patronage, financial clout, and the collusion of revenue officials that enables the land mafia to circumvent the law and even mislead the courts. Consequently, the people of Telangana strongly believe that a specialized enforcement agency like HYDRA is essential to immediately demolish illegal structures on the ground, bypassing the limitations that often constrain the courts.

## Representation Submitted to HYDRA Commissioner

Representatives from various districts recently met HYDRA Commissioner A.V. Ranganath in Hyderabad and submitted a representation. This memorandum was presented by a delegation—led by the social organization 'SPEAKS' (Society for People Empowerment with Actionable Knowledge)—representing the districts of Nizamabad, Kamareddy, Siddipet, Medak, Sangareddy, Ranga Reddy, and Hyderabad. They demanded the establishment of a specialized enforcement agency like HYDRA in all districts and towns across Telangana, urging that its operations be expanded statewide rather than being confined solely to Hyderabad. They highlighted that rapid urbanization has led to severe encroachment upon lakes, natural drains (nalas), public parks, and valuable government lands in the districts, making the presence of HYDRA essential for their protection. The representatives also cited the recent severe flooding in districts like Warangal, Nizamabad, and Kamareddy, explaining that towns are becoming prone to inundation because the land mafia has encroached upon and filled in natural drains and water channels. Noting the lack of proper coordination among local revenue, municipal, and irrigation departments in curbing land encroachments, they called for government assets to be safeguarded through a single, powerful, and independent body like HYDRA. They expressed their full support and solidarity, on behalf of the people of the districts, with the measures HYDRA is taking regarding the demolition of illegal constructions and the restoration of lakes. Upon receiving the representation, Commissioner A.V. Ranganath remarked that the receipt of requests from the districts to curb encroachments serves as a testament to the public's trust in this system; however, he clarified that the government must make a final policy decision regarding its expansion. The representatives explained that the city currently faces its present plight due to past negligence in protecting the interconnected lake network in Hyderabad; therefore, an immediate need exists for a HYDRA-style protection system to safeguard the old lakes and ponds in these districts. They complained that parks designated for public use and open spaces within layouts in the municipalities and corporations of Ranga Reddy district are falling into the hands of the land mafia. The representatives brought to the Commissioner's attention the fact that when a lake or *nala* (drain) is encroached upon in the districts, the Revenue, Municipal, and Irrigation departments often delay action by passing the buck to one another. Noting that the land mafia exploits this lack of coordination among departments, they demanded the establishment of a single, independent, state-wide mechanism—like HYDRA—capable of bringing all these departments together to enforce strict action.

## Existing Laws Suffice

He advised civil society groups that existing laws could be effectively utilized to curb encroachments in the districts even before the arrival of HYDRAA. Under the Telangana Municipalities Act, as well as irrigation and revenue laws, District Collectors and Municipal Commissioners already possess full legal authority to demolish illegal constructions. He suggested revitalizing the task force committees—led by local collectors—to tackle the land mafia and lake encroachments in the districts, and urged the public to file formal complaints directly through the grievance cells (Praja Vani) at Collectorates. Addressing the issue of the land mafia obtaining fraudulent decrees through Lok Adalats and civil courts, he explained the legal avenues for challenging such deceptive orders. He noted that Lok Adalat awards obtained without serving notice to the government or the rightful owners could be challenged and set aside via writ petitions in the High Court, citing recent judgments from higher courts to support this. He advised civil society groups to gather maps showing the Full Tank Level (FTL) and buffer zones of lakes, along with revenue records, using the Right to Information (RTI) Act to compile evidence of encroachments. He emphasized that citizens should be legally informed and exerts legal pressure on officials at the initial stage—as soon as illegal real estate ventures begin—rather than waiting until later.

## Government Yet to Respond

Despite strong demands from the public and civil society organizations (such as 'SPEKA') to establish a HYDRA-like system in districts beyond Hyderabad (including Karimnagar, Warangal, Khammam, Nizamabad, and Kamareddy), the Telangana government has not yet officially expanded it state-wide. HYDRA Commissioner A.V. Ranganath recently addressed public aspirations for a similar body in the districts. Responding to queries from local journalists and citizens during his district tours, he acknowledged the strong public desire for such a system to protect local lakes, ponds, and government lands. However, the agency clarified that HYDRA's jurisdiction is currently limited to the area within Hyderabad's Outer Ring Road (ORR), and the government has not yet issued final legal orders for a statewide expansion. Instead of creating dedicated HYDRA units across the state, the government is reportedly considering granting HYDRA-style independent powers and task force resources directly to the respective district collectors to identify and address illegal constructions in Full Tank Level (FTL) and buffer zones.

---

# కొమురవెల్లి క్షేత్రంలో భక్తుల ఆరోగ్యంతో చెలగాటం: నాసిరకంగా నిత్య అన్నదానం!

**కాంట్రాక్టర్ల చేతుల్లో ఆలయ అధికారులు.. పర్యవేక్షణ దేవుడికే ఎరుక!**

- రోజు వాడాల్సిన సరుకులు కూరగాయలు లేకుండా వంటలు
- కాంట్రాక్టర్లతో చేతులు కలుపుతూ
- తొత్తులు గా వ్యవహరిస్తున్న ఇంచార్జ్ అధికారి
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఆలయ ఈవో అధికారులు



కొమరవెల్లి, నేటిధాత్రి:

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొమరవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో నిత్యం భక్తులతో రద్దీగా ఉంటది ఇటువంటి ఆలయంలో రోజు వచ్చే భక్తుల కొరకై దేవస్థానం వారు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతుంది కానీ కాంట్రాక్టర్లతో తొత్తుగా మారి ఆలయ అధికారులు పర్యవేక్షణ లోపించినదని భక్తులు వాపోయారు ఈరోజు అనగా శనివారం పరిశోధనలో నాణ్యత లేని బియ్యము వండడం వలన అన్నం సరిగ్గా ఉడక లేదు మరియు కూరగాయలు సరుకులు సప్లై చేసే కాంట్రాక్టర్ సరిగ్గా తేనందున నాణ్యత లేకుండా నాసిరకం వంటలు చేస్తూ భక్తులకు వడ్డిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి మరియు సప్లై చేసే కాంట్రాక్టర్ తొత్తులుగా వ్యవహరిస్తూ ఉన్నారని ఇకనైనా భక్తులు ప్రసాదంగా భావించే నిత్య అన్నదానం కార్యక్రమాన్ని నాసిరకం కాకుండా భక్తులకు మంచి నాణ్యత తో కూడిన అన్నదానం అందించాలని భక్తులు కోరుతున్నారు దీనిపై ఆలయ ఈవో సుధాకర్ రెడ్డిని నేటిధాత్రి రిపోర్టర్ ఫోన్లో సంప్రదించగా నేను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని వివరణ ఇచ్చారు

# మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని 'కలెక్టర్' చేసిన అధికారులు!

- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఫ్లెక్సీలో ఫొటో, పేరు తారుమారు
- కలెక్టర్ ఫొటో స్థానంలో మంత్రి ఫొటో. అధికారుల తీరుపై విమర్శలు
- ఫ్లెక్సీ చూసి నవ్వుకున్న జనం.. పర్యవేక్షణపై ప్రశ్నలు





భూపాలపల్లి నేటిధాత్రి:

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శనివారం నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఫొటోను ఉంచి.. దాని కింద జిల్లా కలెక్టర్ పేరు ముద్రించడం చర్చనీయాంశంగా మారింది. సివిల్ సప్లై అధికారుల నిర్లక్ష్యంతో ఈ తప్పిదం జరిగిందని ప్రజలు నవ్వుకుంటున్నారు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో కలెక్టర్ ఫొటో ఉండాల్సిన స్థానంలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చిత్రాన్ని ఉంచడంతో కార్యక్రమానికి హాజరైన వారు అవాక్కయ్యారు.

### మంత్రి ఫొటో జిల్లా కలెక్టర్ పేరు!

ఫ్లెక్సీని రూపొందించిన అధికారులు కనీసం ముద్రణకు ముందైనా పరిశీలించారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పౌరసరఫరాల శాఖకు సంబంధించిన స్మార్ట్ రేషన్ కార్డుల కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్న నేపథ్యంలో ఆయన ఫొటో ఉండటంలో తప్పులేదు. అయితే కలెక్టర్ పేరుకు మంత్రి ఫొటోను జత చేయడం అధికారుల పనితీరుపై విమర్శలకు తావిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15 నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభిస్తున్నట్లు మంత్రి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ఫ్లెక్సీని చూసిన కొందరు.. "అధికారుల పుణ్యమా అని ఉత్తమ్‌కుమార్ రెడ్డిని ఐఏఎస్‌గా మార్చేశారు.. ఏకంగా జిల్లా కలెక్టర్ పదవి కూడా ఇచ్చేశారు!" అంటూ సెటైర్లు వేసుకున్నారు. చిన్నపాటి ముద్రణా పొరపాటే అయినప్పటికీ జిల్లా స్థాయి అధికారుల సమన్వయం, పర్యవేక్షణపై మాత్రం ఈ ఘటన ప్రశ్నలు రేకెత్తిస్తోంది




# మొండ్రాయిలో అంగరంగ వైభవంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

సంగెం, నేటిధాత్రి:

మొండ్రాయి గ్రామపంచాయతీ ఆవరణంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామ పంచాయతీ ఆవరణంలో సర్పంచ్ గూడ స్వరూప-వీరస్వామి, ఉపసర్పంచ్ గూడ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఎంతో అద్భుతంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ గూడ స్వరూప జాతీయ జెండాను ఆవిష్కరించి, గ్రామ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ "మన దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలు వెలకట్టలేనివి. వారి త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు.

స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం మరియు ఐక్యత అనే ఉన్నత విలువలను కాపాడుకుంటూ, ప్రజలందరి సహకారంతో మొండ్రాయి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డులు : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హనుమకొండ, నేటిధాత్రి:

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు.

శనివారం హనుమకొండలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్యలతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ – ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు.

పథకాలతో ఆర్థిక ఊరట: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం, 'గృహ జ్యోతి' కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక ఊరటనిచ్చిన ఘనత ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు.

పకడ్బందీగా లబ్ధి చేరవేత: తాజాగా శనివారం నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టడం సంక్షేమానికి ప్రభుత్వం ఇస్తున్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా కొత్తగా అర్హత పొందిన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, పలువురు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పోచమ్మ తల్లి విగ్రహావిష్కరణకు మేయర్, డిప్యూటీ మేయర్‌కు ఆహ్వానం



**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ శ్రీరాంపూర్ ప్రాంతం 29వ డివిజన్ వాటర్ ట్యాంక్ ఏరియాలో ఈ నెల 23 ఆదివారం రోజున శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం 29వ డివిజన్ కార్పొరేటర్ బండారి సుధాకర్ ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య మహేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి విగ్రహావిష్కరణ మహోత్సవ ఆహ్వాన పత్రికలను అందజేశారు. కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, వాటర్ ట్యాంక్ ఏరియా కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు. పోచమ్మ తల్లి విగ్రహావిష్కరణ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# మల్లక్కపేటలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## తడిపొడి చెత్తల పై ప్రజలకు అవగాహన కార్యక్రమం....



పరకాల, నేటిధాత్రి: పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ దొమ్మటి కవిత మధు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి,జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దొమ్మటి కవిత మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులు,రాజ్యాంగ నిర్మాతల సేవలను స్మరించుకోవాలని అన్నారు. మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశ ప్రజలకు స్వేచ్ఛ,ప్రజాస్వామ్య హక్కులు లభించాయని పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నిర్వర్తిస్తూ గ్రామాభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తడి చెత్త,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పంచాయతీ సిబ్బందికి అందించాలని సూచించారు. చెత్తను విచ్చలవిడిగా రోడ్లపై,కాలువల్లో,ఖాళీ ప్రదేశాల్లో వేయడం వల్ల దోమలు,ఈగలు పెరిగి అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. కాలువల్లో చెత్త పేరుకుపోవడం వల్ల మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి దుర్వాసన,కాలుష్య సమస్యలు తలెత్తుతాయని వివరించారు. ప్లాస్టిక్ చెత్త వల్ల పర్యావరణానికి నష్టం కలగడంతో పాటు పశువులు,ఇతర జంతువులకు కూడా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రతి కుటుంబం ఇంటి వద్దే చెత్తను తడి,పొడి చెత్తగా వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని,బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సర్పంచ్ దొమ్మటి కవిత కోరారు. పరిశుభ్రమైన గ్రామమే ఆరోగ్యకరమైన గ్రామమని,గ్రామ పారిశుద్ధ్య పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగ శ్రీకాంత్,పంచాయతీ కార్యదర్శి సుమలత బండారి,యూపీఎస్ ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్,పీఎస్ ప్రధానోపాధ్యాయులు బ్రహ్మచారి,గ్రామ వార్డు సభ్యులు,ఉపాధ్యాయులు,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు



**వేములవాడ, నేటిధాత్రి:** ఎందరో మహనీయుల త్యాగాలు, అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఐజేయూ ఎ 143 వేములవాడ ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ గీతాన్ని విద్యార్థులు ఆలపించగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య మూడు రంగుల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా, నరసయ్య లు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరంలో దేశం కోసం కుల, మత,వర్గ తేడాలు లేకుండా తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. అమరవీరుల ఆశయ సాధన కోసం దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుతూ, సమగ్ర అభివృద్ధి, సంక్షేమం, స్వేచ్ఛ, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. యువతకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలిపేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో దేశం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన ప్రతి ఒక్క అమరవీరుడికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల సంఘం పక్షాన ఘన నివాళులర్పించారు. దేశ ప్రగతిలో జర్నలిస్టులు కూడా బాధ్యతాయుత పాత్ర పోషిస్తూ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గం, సభ్యులు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# మొగుళ్లపల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మొగుళ్లపల్లి మండల కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగాయి. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ రంగాల ప్రముఖులు, సంఘాల ప్రతినిధులు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము . లిఖితో సర్పంచ్ మోటే ధర్మారావు క్యాత రాజు రమేష్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో తాపీ మేస్త్రీ సంఘం గౌరవ అధ్యక్షులు చెక్క రాజయ్య జెండా ఆవిష్కరించారు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంఘం తరపున చెక్క రాజయ్య హర్షం మహేష్, బండారి సదయ్య, దశరథం, శ్రీకాంత్, రమేష్, సతీష్, సంపత్ నాగరాజు వెంకటేష్ తదితరులు జెండా వందనంలో పాల్గొని దేశభక్తిని చాటారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి వర్గం, ప్రతి సంఘం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అంతా "భారత్ మాతాకీ జై", "వందేమాతరం" నినాదాలతో మారుమోగింది. వివరణ హాజరైన వారందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చర్ల, నేటిధాత్రి:** చర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు భీమవరపు మురళి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# హన్మకొండలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**హన్మకొండ, నేటిధాత్రి:** హన్మకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. అనంతరం స్వాతంత్ర్య





సమరయోధులు, వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. వివిధ శాఖల శకటాలు, అభివృద్ధి ప్రదర్శనలు, విద్యార్థుల దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# మిన్నంటిన స్వాతంత్ర్య వేడుకలు



ఆళ్లపల్లి, నేటిధాత్రి: ఆళ్లపల్లి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, పాఠశాలలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీవో శ్రీనివాస్ నాయక్, వైద్యాధికారి డాక్టర్ గోపిలాల్, వ్యవసాయ అధికారి కుమార్‌రాజా, ఎస్సై ముత్తినేని సోమేశ్వర్ తదితరులు జెండా ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతోగు ఆశ్రమ పాఠశాలతో పాటు పలు విద్యాసంస్థల్లో విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పార్టీల నాయకులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం పలుచోట్ల మిఠాయిలు పంపిణీ చేశారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో తరుణ్ ప్రసాద్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీపీఓ కృష్ణమూర్తి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం కోసం ఎందరో వీరులు ప్రాణత్యాగం చేశారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి పౌరుడిలో దేశభక్తి భావన ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కుమార్ నాయక్ జన్మదిన వేడుకలు



బాలానగర్, నేటిధాత్రి: మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు జటావత్ కుమార్ నాయక్ జన్మదిన వేడుకలు శనివారం పెద్దాయపల్లి చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రెడ్డి కుమార్ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మండల నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఎన్నిక



## గాజుల బిక్షపతి మాదిగ గోరి కొత్తపల్లి మండల ఇన్చార్జి....

**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీలను మండల ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో గ్రామ నూతన కమిటీలను ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గోరికొత్తపల్లి మండలంలో వివిధ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీలను వేయడం జరిగింది అనేక ఉద్యమాలు చేసి ఏబిసిడి వర్గీకరణ సాధించిన ఘనత మందకృష్ణ మాదిగది ఆరోగ్యశ్రీ రావడం కోసం అనేక పోరాటాలు చేసి ఆరోగ్యశ్రీని సాధించిన ఘనత మందకృష్ణ మాదిగ దక్కుతుంది అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు గ్రామ కమిటీ అధ్యక్షులు ఇర్ల పాణి ఉపాధ్యాయులు బాబు అధికార ప్రతినిధి ఈర్ల రాజేందర్ ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి సదయ్య సహాయ కార్యదర్శి బొమ్మకంటి వేణు కోశాధికారి శీను ఏకగ్రీవంగా ఎన్నికైనారు అని వారు తెలిపారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు గంగాధర రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్‌లి పాల్గొని జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ మాట్లాడుతూ ఎందరో త్యాగాల ఫలితమే ఈరోజు భారత దేశం మొత్తం సంబరాలు చేసుకుంటున్నాం కాబట్టి భారత స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయాల స్ఫూర్తితో ముందుకు నడవాలని అన్నారు....ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధువంశీ కృష్ణ తెలంగాణ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ చైర్మన్ దబ్బెట రమేష్ జిల్లా నాయకులు చిలుకల రాయకోమురు మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ వికలాంగుల మండల అధ్యక్షుడు పిట్టల సాంబయ్య మాజీ ఎంపీటీసీ గుర్రపు సునీత తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల ఆదిరెడ్డి ఆరెపల్లి నరసింహారావు దబ్బెట రవి పుల్ల సమ్మయ్య క్యాతం మార్కండేయ చిలుకల సదానందం సరిగొమ్ముల సదయ్య యూత్ నాయకులు అల్లం రాజు ఏకు కిషన్ సుమన్ తదితరులు పాల్గొన్నారు..సదయ్య యూత్ నాయకులు అల్లం రాజు ఏకు కిషన్ సుమన్ తదితరులు పాల్గొన్నారు..

# రేవంత్‌రెడ్డి ములుగు పర్యటనను అడ్డుకుంటాం



హన్మకొండ, నేటిధాత్రి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ములుగు జిల్లా పర్యటనను అడ్డుకుంటామని తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కాంట్రాక్టర్ల జేఏసీ నేత మంద శ్యామ్ హెచ్చరించారు. హనుమకొండలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేపట్టిన పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ముందుగా అమలు చేసి అనంతరం పర్యటనలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ములుగు పర్యటనను రద్దు చేసుకోవాలని, లేనిపక్షంలో అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# శ్రావణ మాసం తొలి శుక్రవారం ప్రత్యేక పూజలు



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండలం లోని ఈదులపల్లి గ్రామ శివారులోని రేవణ సిద్ధేశ్వర స్వామి దేవాలయం లో ప్రత్యేక శ్రావణ మాసం తొలి శుక్రవారం సందర్భంగా శ్రీ జగద్గురు రేవణ సిద్ధేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక రుద్రాభిషేకం, బిల్వార్చనతో పాటు అమ్మవారికి కుంకుమార్చన పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. ఈ కార్యక్రమం లో రాచయ్య స్వామి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమాకాంత్ పాటిల్ జన్మదిన వేడుకలు



జహీరాబాద్, నేటిధాత్రి: బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, సీడీసీ మాజీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ జన్మదినం సందర్భంగా ఝరాసంగం మండల కేంద్రంలోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఉమాకాంత్ పాటిల్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విజేందర్‌రెడ్డి, బొగ్గుల సంగమేశ్వర్, ఎజాజ్‌బాబా, రాయికోటి నర్సింలు, భోజిరెడ్డి, తోట ఆనంద్‌కుమార్, సంగన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కాట్రేవుల ఐలన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో అమరవీరులు చేసిన త్యాగాల ఫలితమే ఈ స్వేచ్ఛ అని, స్వాతంత్ర్య ఫలాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తౌటం లక్ష్మి, వివిధ పార్టీల నాయకులు, పాత్రికేయులు, విద్యార్థులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మార్కెట్ కమిటీ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఏ.సాయి చరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాణిక్‌రావు చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ



జహీరాబాద్, నేటిధాత్రి: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐక్యత, సోదరభావం, దేశభక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెలిచాల ప్రజా కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



కరీంనగర్, నేటిధాత్రి: కొత్తపల్లి మండలం వెలిచాల ప్రజా కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకుల నరసన్న పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రజా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు



**వరంగల్, నేటిధాత్రి:** వరంగల్ తూర్పు నియోజకవర్గ తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిగేటి రవికుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం వంటి రాజ్యాంగ విలువలను పరిరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో నూరున్నిసా రవికుమార్, మానుపాటి రమేష్, జన్ను సంతోష్, అడ్డూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తయిన పనులకు రంగులేసి కొత్తవిగా చూపిస్తున్నారు



**పరకాల, నేటిధాత్రి:** పట్టణ అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరై పూర్తయిన 100 పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల పనులకు రంగులు వేసి కొత్త పనులుగా చూపిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా ఒక్క కొత్త అభివృద్ధి పనినైనా చూపించాలని సవాల్ చేశారు. 100 పడకల ఆసుపత్రిలో వైద్య పరికరాలు, సిబ్బంది కొరత ఉందని, వెంటనే నియామకాలు చేపట్టి ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు



**కరీంనగర్, నేటిధాత్రి:** రామడుగు మండలం గోపాలరావుపేటలో లయన్స్ క్లబ్, పెన్షనర్స్ అసోసియేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్ర శ్యాంసుందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎందరో త్యాగధనుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్యాన్ని కాపాడుకునేందుకు దేశ ప్రజలంతా ఐకమత్యంతో ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గొడుగు అంజియాదవ్, పాకాల మోహన్, మూల అనంతరెడ్డి, పెన్షనర్స్ సంఘం కార్యవర్గ సభ్యులు, లయన్స్ క్లబ్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కరకగూడెం, నేటిధాత్రి: కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ జాతీయ పతాకానికి వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు నాగబండి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పోలబోయిన తిరుపతయ్య, సర్పంచ్ సుజాత, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాయపర్తిలో పీఆర్‌టీయూ సర్వసభ్య సమావేశం




**రాయపర్తి, నేటిధాత్రి:** జెడ్పీహెచ్ఎస్ రాయపర్తి పాఠశాలలో పీఆర్‌టీయూ--టీఎస్ రాయపర్తి మండల శాఖ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షుడు ఆవుల రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరెడ్డి మహేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఉపాధ్యాయుల సమస్య ఏదైనా పీఆర్‌టీయూ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కటకం రఘు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు మెరుగైన ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీ సాధించేందుకు సంఘం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి గాదె ప్రవీణ్‌రెడ్డి వార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ: అధ్యక్షుడిగా గాదె ప్రవీణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆవుల రవీందర్, అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్.స్వామి, పి.శ్రవణ్‌కుమార్, మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా ఎం.జ్యోతి, పి.దివ్యవాణి, ఉపాధ్యక్షులుగా కె.శ్రీనివాస్, ఎం.డి.అన్వర్, మహిళా ఉపాధ్యక్షులుగా ఏ.వనమాల, ఎల్.స్వప్న, కార్యదర్శులుగా కె.మురళి, కె.సురేష్, మహిళా కార్యదర్శులుగా బి.ప్రమీల, ఎం.శ్రీదేవిలను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎన్.ప్రసాద్‌రావు, ఉగ్గే రమేష్, ఎం.వెంకటేశ్వర్లు, ఆర్.వినోద్‌రెడ్డి, కె.శ్రీనివాస్‌తో పాటు సీనియర్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో జయశ్రీ, తహసీల్దార్ వసంతరావు, ఎస్సై సతీష్, సీఐ డి.మల్లేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి తదితరులు తమ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. వివిధ ప్రభుత్వ, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీలు, యువజన సంఘాల కార్యాలయాల్లోనూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, స్వాతంత్ర్య ఫలాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నగదు ప్రో త్సాహకాలు అందజేత



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండల కేంద్రం లోని జెడ్పీహెచ్ఎస్ బాలి కల పాఠశాలలో కీర్తిశేషులు బాసాని సుదర్శన జ్ఞాప కార్థం వారి కుమారులు ప్రథమ బహుమతిగా బాస ని అన్వితకు 5000 రూపా యలను, ద్వితీయ బహుమతి దిద్ది సాంబయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు దిద్ది రమేష్, ప్రభాకర్ శివరాత్రి దీవెనకు 4000 రూపాయ లు ,తృతీయ బహుమతిగా కీర్తిశేషులు సామల రాధమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ మత్తగిరి స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సామల బిక్షపతి ఎండీ రేష్మ కు 3000 రూపా యలను అందజేశారు.అలా గే జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో మొదటి బహు మతిగా కీర్తిశేషులు బాసాని శంకరయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు 5000 రూపా యలను భాసని నిఖిల్ కు ప్రథమ బహుమతిగా, భాస ని. సుబ్రహ్మణ్యం,ద్వితీయ బహుమతిగా దిద్ది సాంబ య్య జ్ఞాపకార్థం వారి కుమారులు దిద్ది రమేష్, ప్రభాకర్ లు భాషబోయిన శ్రీధర్ కు 4000 రూపాయ లు,తృతీయ బహుమతిగా ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు కీర్తిశేషులు సామల వీరేశం జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ మత్తగిరి స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సామల బిక్షపతి దుర్గుబాల చరణ్ కు 3000 రూపాయలను అందజేశారు ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్లు జనార్దన్ శ్రీలత స్థానిక సర్పంచ్ చింతల ఉమా రవిపాల్ సహకార సంఘం అధ్యక్షులు బాసని ప్రభాస్, బాసాని నవీన్ ఉపాధ్యా యులు గుండు సదానందం పద్మ రాజబాబు సత్యం సాద్ వంశీ శ్రీనివాస్ రాజ రెడ్డి శేఖర్ బాబు రేణుక సుజాత లక్ష్మీరాయి రంజిత్ కుమార్ కుమారస్వామి గీత విజయలక్ష్మి రాజేష్ శర్మ పాల్గొన్నారు


# వరంగల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు



**వరంగల్, నేటిధాత్రి:** ఖిలా వరంగల్ ఖుషి మహల్ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి కొండా సురేఖ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గాంధీజీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రగతి నివేదికను వివరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య సమరయోధులను మంత్రి సన్మానించారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, డీసీపీ అంకిత్‌కుమార్, డీఎఫ్ఓ నిఖిత, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆధారం కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక భరోసా.

- నిరుపేద కుటుంబాలకు చేయూతగా ఎన్ఎఫ్‌బీఎస్ పథకం.
- **1,318 కుటుంబాలకు రూ.2.39 కోట్ల ఆర్థిక సహాయం.**
- **765 మహిళా సంఘాలకు రూ.72.50 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు.**
- **లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన :: రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.**



**ములుగు, నేటిధాత్రి:** నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ద్వారా కుటుంబానికి ప్రధాన ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందని, మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారత లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం తంగేడు మైదానంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ కింద కుటుంబానికి ప్రధాన ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోయిన ములుగు జిల్లాలోని 1,318 నిరుపేద కుటుంబాలకు మొత్తం రూ.2 కోట్ల 39 లక్షల ఆర్థిక సహాయం, 765 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.72 కోట్ల 50 లక్షల బ్యాంక్ లింకేజీ రుణాలకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, కుటుంబానికి ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచేందుకు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం సహాయక సంఘాల బలోపేతమే లక్ష్యంగా బ్యాంక్ లింకేజీ రుణాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా మహిళా సంఘాలు తమ జీవనోపాధి కార్యకలాపాలను విస్తరించుకొని, కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు ఆర్థికంగా మరింత స్వయం సమృద్ధి సాధించాలని లబ్ధిదారులకు సూచించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



**భూపాలపల్లి, నేటిధాత్రి:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐడీఓసీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేసి, బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, డీఆర్వో వసంతకుమారి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాగారంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పరకాల, నేటిధాత్రి:** మండలంలోని నాగారం గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు కాసగాని రాజ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో సాగుతోందని, వికసిత్ భారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కీర్తివర్ధన్ సత్తా.. ప్రథమ తరగతిలోనే ఉత్తమ విద్యార్థిగా ఎంపిక



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** మొగుళ్లపల్లి మండలం పర్లపల్లి గ్రామంలోని ఎస్.వీ. విద్యాలయంలో చదువుతున్న నడిగోటి రాము కుమారుడు కీర్తివర్ధన్ ప్రథమ తరగతిలోనే ఉత్తమ విద్యార్థిగా ఎంపికై పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తెచ్చాడు. చదువులో చురుకుదనం, క్రమశిక్షణ, మంచి ప్రవర్తనకు గుర్తింపుగా పాఠశాల కరస్పాండెంట్ మోరె రవీందర్‌రెడ్డి కీర్తివర్ధన్‌ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. జాతీయ పండుగ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలోనూ కీర్తివర్ధన్ పాల్గొని అందరి ప్రశంసలు అందుకున్నాడు. కుమారుడి ప్రతిభపై తండ్రి నడిగోటి రాము హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ రైజింగ్--2047 విజన్‌తో అభివృద్ధి



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాసరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. భూ భారతి ద్వారా జిల్లాలో 223 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి 53,763 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో 4,586 ఇళ్లు మంజూరు కాగా 797 ఇళ్లు పూర్తయ్యాయని చెప్పారు. రైతు రుణమాఫీలో 29,683 మందికి రూ.299.34 కోట్లు, రైతు భరోసా కింద 1,27,151 మంది రైతులకు రూ.144.93 కోట్ల పెట్టుబడి సాయం అందించినట్లు వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# టీఆర్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండాల్ అరెస్ట్...



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ముందస్తు హౌస్ అరెస్ట్ చేసి జహీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

సంగారెడ్డిలో సీఎం కార్యక్రమం సందర్భంగా ప్రజా సమస్యలపై ప్రశ్నించకుండా, నిరసన వ్యక్తం చేయకుండా ముందస్తుగా నాయకులను హౌస్ అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమే. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉద్యమాలను అణచివేయడం సరైన పద్ధతి కాదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేర్చాలి. ముందస్తు అరెస్టులు, హౌస్ అరెస్టులతో ప్రజల గొంతును నొక్కలేరు. ప్రజా సమస్యలపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటుంది.

# విశిష్ట వైద్య సేవలకు డాక్టర్ అవినాష్ తిప్పనికి పురస్కారం



**వరంగల్, నేటిధాత్రి:** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రతిమ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్, శస్త్రచికిత్స క్యాన్సర్ విభాగాధిపతి డాక్టర్ అవినాష్ తిప్పనికి ప్రశంసా పురస్కారం లభించింది. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద చేతుల మీదుగా ఆయన పురస్కారాన్ని అందుకున్నారు. వైద్యరంగంలో విశిష్ట సేవలు, రోగుల పట్ల అంకితభావాన్ని గుర్తించి ఈ పురస్కారం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ.. క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రతిమ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో నిర్వహిస్తున్న ఉచిత క్యాన్సర్ పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పురస్కారం అందుకున్న డాక్టర్ అవినాష్‌ను ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు, సిబ్బంది అభినందించారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నివాళులర్పించారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుతూ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చల్ల చక్రపాణి, మారేపల్లి రవీందర్, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, అబ్బు ప్రకాశ్‌రెడ్డి, చిందం రవి, నిమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 15వ వార్డులో జాతీయ పతాకావిష్కరణ




**పరకాల, నేటిధాత్రి:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పరకాల పట్టణంలోని 15వ వార్డులో కౌన్సిలర్ కుక్కల విజయ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వార్డు ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య ఫలాలను భావితరాలకు అందించేలా బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, ఆకుల శ్రీధర్, చందుపట్ల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం 28వ వార్డులో కౌన్సిలర్ భోగం నరేందర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ నాయకత్వంలో సాగిన ఉద్యమాలను స్మరించుకున్నారు. దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీకేఎం ప్రభుత్వ కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**దేశాయిపేట, నేటిధాత్రి:** వరంగల్ సీకేఎం ప్రభుత్వ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.పోషయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు జ్ఞానం, క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తిని అలవర్చుకుని సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఎన్‌సీసీ క్యాడెట్లు నిర్వహించిన కవాతు ఆకట్టుకుంది. కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ పి.సతీష్‌కుమార్, లైబ్రేరియన్ అనిల్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాసేవకే అంకితం.. స్వాతంత్ర్య దినోత్సవం రోజూ క్షేత్రంలోనే సర్పంచ్



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** మొగుళ్లపల్లి బస్టాండ్ సమీపంలో ప్రధాన తాగునీటి పైప్‌లైన్ లీకేజీతో ఐదు రోజులుగా నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సమస్యను పరిష్కరించేందుకు సర్పంచ్ చాట్ల విజయ్ రవీందర్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం నేరుగా లీకేజీ ప్రాంతానికి చేరుకుని పంచాయతీ సిబ్బందితో కలిసి మరమ్మతు పనులను పర్యవేక్షించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై కూడా దృష్టి సారించారు. పండుగ రోజున కూడా ప్రజల సమస్య పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సర్పంచ్ చొరవను గ్రామస్థులు అభినందించారు.

# గుల్మోహర్ పార్క్ రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** గుల్మోహర్ పార్క్‌లోని రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రావుస్ విద్యా సంస్థల చైర్మన్ పోల్సాని ప్రభాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని




ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన మార్చ్ పాస్ట్, జాతీయ జెండాకు సమర్పించిన గౌరవ వందనం ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తిని ప్రతిబింబించేలా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశ నాయకుల వేషధారణలు, గేయాలు మరియు దేశభక్తి నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరయోధుల మహోన్నత త్యాగాలను, దేశ స్వాతంత్ర్య ప్రాముఖ్యతను విద్యార్థులు తమ ప్రసంగాల ద్వారా వివరించారు. అనంతరం చైర్మన్ శ్రీ పోల్సాని ప్రభాకర్ రావు మాట్లాడూతూ... విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, ప్రతి ఒక్కరూ నైతిక విలువలు పెంపొందించుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములయ్యే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. విద్యార్థులలో జాతీయ భావాన్ని పెంపొందించేలా పాఠశాల యాజమాన్యం కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేడుకల ముగింపులో విద్యార్థులకు తీపి పదార్థాలను పంపిణీ చేశారు.

## జైపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో శ్రీపతి బాపూరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, గ్రామస్తులు జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వనజారెడ్డి, ఏఈ కాంక్ష, ఏపీవో బాలయ్య, సర్పంచ్ కూన భాస్కర్, ఉప సర్పంచ్ ఇరిగిరాల శ్రావణ్, పంచాయతీ కార్యదర్శి బి.ఉదయ్‌కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## తంగళ్లపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తంగళ్లపల్లి, నేటిధాత్రి:** మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, గ్రామపంచాయతీ, ప్రభుత్వ పాఠశాలల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో, తహసీల్దార్, ఎస్సైలు, ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగించాలని, నేటి యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.


## గోపాలరావుపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**తంగళ్లపల్లి, నేటిధాత్రి:** తంగళ్లపల్లి మండలం గోపాలరావుపల్లి ప్రభుత్వ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందించిన గోట్ల మధు యాదవ్ సేవలను అభినందించారు. అలాగే గ్రామ అంగన్‌వాడీ ఆయాగా 25 ఏళ్లుగా సేవలందించి పదవీ విరమణ చేస్తున్న చొప్పదండి భాగ్యవనును గ్రామపంచాయతీ పాలకవర్గం, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. చిన్నారుల సంరక్షణలో ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్పంచ్ గుండు ప్రేమ్‌కుమార్, ఉపసర్పంచ్, పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ పోచమ్మ ఆలయంలో వైభవంగా ద్వారాజా ప్రతిష్ఠాపన





**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, శ్రీరాంపూర్ ప్రాంతం 29వ డివిజన్ వాటర్ ట్యాంక్ ఏరియాలో కొలువైన శ్రీశ్రీశ్రీ పోచమ్మ ఆలయంలో ద్వారాజా ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 29వ డివిజన్ కార్పొరేటర్, మంచిర్యాల నగర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బందారి సుధాకర్ దంపతులు, జక్కుల రాజేశం దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాలనీవాసులందరి సహకారంతో శ్రీ పోచమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అమ్మవారి కరుణాకటాక్షాలు 29వ డివిజన్ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, సలహాదారులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, వాటర్ ట్యాంక్ ఏరియా కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీకృష్ణవేణి పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**నస్పూర్, నేటిధాత్రి:** విద్యానగర్‌లోని శ్రీకృష్ణవేణి హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బత్తిని దేవన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.
స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని దేశభక్తి, క్రమశిక్షణ, నైతిక విలువలతో బాధ్యతగల పౌరులుగా ఎదగాలని సూచించారు. అనంతరం విద్యార్థుల దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తంగళ్లపల్లిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ



**తంగళ్లపల్లి, నేటిధాత్రి:** తంగళ్లపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మునిగల రాజు ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. వారి పోరాటాలు, త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింహగౌడ్, జలగం ప్రవీణ్, పూర్మాని లింగారెడ్డి, లింగాల భూపతి, మచ్చ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు మండలవ్యాప్తంగా విద్యుత్ సరఫరా నిలిపివేత



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండలంలో సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా ఆదివారం (16న) ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఝరాసంగం, జీర్లపల్లి, బోడగామ, బొప్పనపల్లి, ప్యాలవరం, గుంతమర్పల్లి, జోనగామ, సర్పాపూర్, కమల్‌పల్లి, కప్పడ్, చిన్నసంగం, ఏడాలకులపల్లి, చీలమామిడి, అనంతసాగర్, ఇస్లాంపూర్ గ్రామాలకు సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**కారేపల్లి, నేటిధాత్రి:** సింగరేణి మండలం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, కళాశాల స్థలదాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత మార్చిలో ద్వితీయ సంవత్సరం తరగతుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏడుగురు విద్యార్థులకు నేదునూరి విట్టల్, నరేష్ తల్లిదండ్రుల పేరిట ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున రూ.7 వేల ప్రోత్సాహక బహుమతులు అందించారు. అలాగే 2026--27 విద్యా సంవత్సరంలో ప్రతి తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.25 వేల ప్రోత్సాహక బహుమతి అందిస్తామని భయ్యా శ్రీలత ప్రకటించారు. కళాశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం



**పరకాల, నేటిధాత్రి:** ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అనుభవిస్తున్నామని 18వ వార్డు మాజీ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పరకాల పట్టణంలోని రాజపేట కాలనీలో అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వందేమాతరం, జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. వారి ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జయమ్మ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## జిపిఓల సౌకర్యవంతనికి నూతన భవనం




**నూతన జీపీఓల భవనాన్ని ప్రారంభించిన ఆర్డిఓ హరికృష్ణ....**

**భూపాలపల్లి, నేటిధాత్రి:** జిపిఓల సౌకర్యవంతనాని కి నూతన భవనం ప్రారంభించుకోవడం సంతోషకరమని ఆర్డిఓ హరికృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన జీపీఓల (గ్రామ పాలన అధికారుల) భవనాన్ని రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) హరికృష్ణ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, రిబ్బన్ కట్ చేసి నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌డీఓ హరికృష్ణ మాట్లాడుతూ... నూతన భవన అందుబాటులోకి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత వేగంగా, సమర్థవంతంగా అందించడానికి ఈ భవనం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఉద్యోగులు ప్రజల సమస్యల పట్ల స్పందిస్తూ, విధుల్లో నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. కలెక్టర్ రాహుల్ శర్మ చొరవతో ఈ భవనాన్ని ప్రారంభించుకున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీరాజయ్య, డిప్యూటీ తహశీల్దార్ అంజలి రెడ్డి ఆర్ఐ రామస్వామి జిపిఓల జిల్లా అధ్యక్షుడు మహేందర్ జిపిఓల మండల అధ్యక్షుడు కుమార్ రెవెన్యూ సిబ్బంది, జేపీఓలు పాల్గొన్నారు.

## 22వ వార్డులో ఘనంగా కనకదుర్గమ్మ బోనాలు







**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణంలోని 22వ వార్డులో చిలువేరు వంశస్థుల ఆరాధ్య దైవం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి బోనాల పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ బాణాల ప్రసన్న శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మిరామానంద్, చిలువేరు వంశస్థులు మాజీ సర్పంచ్, కాంటెస్టెడ్ కౌన్సిలర్ చిలువేరు రజినీ భారతి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తి శ్రద్ధలతో కనకదుర్గమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ధూప దీప నైవేద్యాలతో ముక్కులు చెల్లించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో నర్సంపేట పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, భక్తిశ్రద్ధలతో పండుగను నిర్వహిస్తున్న చిలువేరు వంశస్థులను, వార్డు ప్రజలను అభినందించారు. చిలువేరు వంశస్థులు మాజీ సర్పంచ్,కాంటెస్టెడ్ కౌన్సిలర్ చిలువేరు రజినీ భారతి రమేష్ మాట్లాడుతూ.. శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి బోనాల పండుగ చిలువేరు వంశస్థులకు ఎంతో ప్రత్యేకమైనదన్నారు. వంశపారంపర్యంగా వస్తున్న ఆచార సంప్రదాయాలను కొనసాగిస్తూ ప్రతి ఒక్కరూ ఐక్యంగా పండుగను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బాణాల ప్రసన్న శ్రీనివాస్ మాట్లాడుతూ.. కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో వార్డు ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా భక్తిశ్రద్ధలతో నిర్వహించే బోనాల పండుగను ప్రజలందరి సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నామని, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో చిలువేరు వంశస్థులు రమేష్,రజినీ భారతి,గండి గిరి, జనగం వీరకుమార్, కంది వెంకటరెడ్డి, తాళ్లపెల్లి శ్రీనివాస్, గండి విజయ్‌కుమార్, బోలగాని వీరన్న, శ్రీకాంత్, అనిల్ మహేంద్ర, ఎస్.కె. యూసుఫ్, బేరి బన్ను తదితరులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. లింగంపల్లి సగర సంఘం, శేరిలింగంపల్లి లారీ అసోసియేషన్, గుల్మోహర్ పార్క్, నేతాజీనగర్ కమ్యూనిటీ హాల్, గచ్చిబౌలి అంజయ్యనగర్ సగర సంఘం వద్ద తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే స్వేచ్ఛ లభించిందన్నారు. స్వాతంత్ర్య ఫలాలు పేదలతో పాటు సమాజంలోని ప్రతి వర్గానికి అందేలా పాలకులు కృషి చేయాలని కోరారు. దేశ సమైక్యతను కాపాడుతూ స్వాతంత్ర్య విలువలను పరిరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు, ప్రజలు పాల్గొన్నారు.

## భూక్య తిరుపతినాయక్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్, నేటిధాత్రి:** చింతకుంట శాంతినగర్‌లో శస్త్రచికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న కొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ భూక్య తిరుపతినాయక్‌ను కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ శనివారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్, ఏనుగు రవీందర్‌రెడ్డి, పొన్నం అనిల్, రెడ్డవేణి మధు తదితరులు పాల్గొన్నారు.


## వేతనాలందవు.. బతుకు బండి లాగేదెలా..?

- మూడు నెలలు పూర్తవుతున్న అంటినీ వేతనం
- ఫీల్డ్ అసిస్టెంట్ల వేతన నేతలు
- భారమపురున్న కుటుంబ పోషణ
- ఆందోళనలో ఫీల్డ్ అసిస్టెంట్లు



33 మంది క్షేత్ర సహాయకులకు గాను 21 మంది క్షేత్ర సహాయకులు విధులు నిర్వహిస్తున్నారు. మండల వ్యాప్తంగా 8,651 జాబ్ కార్డులలో 16,437 మంది ఉపాధి కూలీలు ఉన్నారు. ఇందులో 6,280 ఆక్టివ్ జాబ్ కార్డులో 10,834 మంది కూలీలు పనులు నిర్వహిస్తున్నారు. ఈ మొత్తం మందిలో 45 శాతం ఎస్సీ కూలీలే పనులకు వెళుతున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి.

**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వీబీజీఆర్ఎంజీ చట్టం ఇటు క్షేత్ర సహాయకులకు, అటు చిన్న, సన్నకారు రైతులకు భారంగా మారింది. గతంలో ఉన్న 90:10 శాతం ఆర్థిక వాటాను 60:40 శాతానికి తగ్గించడంతో అదనపు ఆర్థిక భారం రాష్ట్రాలపై పడింది. పని దినాల కేటాయింపు డిమాండ్ ఆధారంగా కాకుండా నార్మేటివ్ విధానం వల్ల కేటాయించడంతో సిబ్బంది, క్షేత్ర సహాయకులు, కూలీలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం లేకపోలేదు. కూలీల వేతనాలు వారి చెమట ఆరే లోపు అందిస్తే, కుటుంబ పోషణ భారం కాదు. ఒకటి కాదు రెండు కాదు. దాదాపు మూడు నెలల నుండి వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణ భారమై, అప్పుల పాలవుతున్న ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. అధికారులకు వినతి పత్రాలు అందిస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని క్షేత్ర సహాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఝరాసంగం వ్యాప్తంగా 33 గ్రామపంచాయతీలు ఉండగా విటి పరిధిలో



**భారమవుతున్న కుటుంబ పోషణ...** వీరందరికీ క్షేత్ర సహాయకులు ముందుండి పనులను గుర్తించి, పనులు నిర్వహించి, వేతనాలు అందే వరకు కూలీలకు అండగా నిలుస్తారు. నర్సరీ నిర్వహణ, మొక్కలు నాటడం, వాటికి నీరు అందించటం, చెరువుల్లో కూడిక తీత వంటి పనులను నిర్వహిస్తున్నారు. నూతనంగా గ్రామపంచాయతీలు ఏర్పడడంతో దాదాపు 3 నుండి 4 గ్రామపంచాయతీలకు ఒకే ఫీల్డ్ అసిస్టెంట్ పని భారంతో విధులు నిర్వహిస్తున్నారు. అయినా మే నుండి ఇప్పటివరకు ప్రభుత్వం వేతనాలు విడుదల చేయకపోవడంతో దినదిన గండంగా, కుటుంబ పోషణ భారమై, అప్పుల పాలవుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ పేద కూలీలకు (ఎంజిఎస్ఆర్ఈజిఎస్) వీబీజీఆర్ఎంజీ చట్టం ద్వారా ఉపాధి కల్పన, సుస్థిర అభివృద్ధి. గ్రామీణ పేదల జీవనోపాధి వనరులను శక్తివంతం చేసే కార్యక్రమాల్లో కీలకంగా పనిచేస్తున్నారు. పనుల ప్రదేశాల వద్ద పారదర్శకంగా నిరంతరం పర్యవేక్షణచేసే ఫీల్డ్ అసి స్టెంట్ల పరిస్థితి వేతనాలు అందక మరి దయనీయంగా మారింది.



**కనీస వేతనం రూ.26,000 చెల్లించాలి..** అందరికీ ఒకే విధమైన గౌరవ వేతనాన్ని రూ.26 వేలు అందించాలని వారు కోరుతున్నారు. శాసనసభ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్ర సహాయకులకు అనేక హామీలను ఇచ్చి, అధికారంలోకి వచ్చాక క్యాబినెట్ సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు కొంత భరోసా కల్పించింది. కానీ వాటిని అమలు చేయడం లేదని, కాంగ్రెస్ హామీలు అందని ద్రాక్షగా ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నారు.

**మూడు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలి -ఈశ్వర్ పాటిల్, ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షులు..** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంజిఎస్ఆర్ జిఎస్) వీబీజీఆర్ఎంజీ చట్టంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వారందరూ ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారే. జీతాలు లేక ఇంట్లోకి నిత్యవసర వస్తువులు కూడా తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది. వేతనాలను వెంటనే విడుదల చేయాలి. మూడు నెలలుగా వేతనాలు అందక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నం. గత సంవత్సరం మంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. ప్రభుత్వం ప్రతినెల మొదటి వారంలోనే వేతనం చెల్లించాలి.

## నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ పోతిపెద్ది కిషన్ రెడ్డి



**ముత్తారం, నేటిధాత్రి:** ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పత్తి దేవేందర్ రెడ్డి, పోతుపెద్ది రాజేష్ రెడ్డి దాతృత్వ సహాయంతో గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో 1000 లీటర్ల సామర్థ్యం గల వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ వాటర్ ప్లాంట్ గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండాలని గ్రామ అభివృద్ధికి దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తే ఓడేడు గ్రామ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓడేడు ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, గ్రామ పాలకవర్గ వార్డు సభ్యులు పూదరి స్వప్న మహేందర్, కొలిపాక లక్ష్మి చంద్రయ్య, పొలవేన రవళి శ్రావణ్, నరెడ్ల రమేష్, దాసరి దామోదర్, రత్న రాజేశ్వరి ఎల్లయ్య, రత్న రవి వివిధ పార్టీల నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జన్మదిన వేడుకలు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ 35వ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బట్టు కరుణాకర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర లీగల్ కమిటీ సభ్యురాలిగా గజ్జెల సదారాణి



**పరకాల, నేటిధాత్రి:** బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర లీగల్ కమిటీ సభ్యురాలిగా హనుమకొండ జిల్లా పరకాలకు చెందిన గజ్జెల(వేముల)సదా రాణి ఎన్నికయ్యారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ఆదేశాల మేరకు కిసాన్ మోర్చా రాష్ట్ర కమిటీలను ప్రకటించారు. కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవపురం లక్ష్మీనరసయ్య చేతుల మీదుగా,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుల సమక్షంలో సదా రాణికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సదా రాణి మాట్లాడుతూ రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించిన కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవపురం లక్ష్మీనరసయ్య, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు,పార్టీ అగ్రనేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశానికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించిందని అన్నారు. మోదీ నాయకత్వంలో పనిచేసే అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ,తన శక్తివంచన లేకుండా పార్టీ అభివృద్ధికి,కిసాన్ మోర్చా బలోపేతానికి కృషి చేస్తానని సదారాణి పేర్కొన్నారు.

# పంచాయతీ సేవల్లో సురేష్‌కు అరుదైన గౌరవం



మంచిర్యాల, నేటిధాత్రి: పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన జైపూర్ మండలం ముదిగుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి పి. సురేష్‌కు ప్రశంసా పత్రం లభించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ఆయన పురస్కారం అందుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసినందుకు ఈ గుర్తింపు లభించింది. సురేష్‌ను ఎంపీడీవో, ఎంపీవో శ్రీపతి బాపురావు, పంచాయతీ కార్యదర్శులు అభినందించారు. మరింత అంకితభావంతో ప్రజలకు సేవలందిస్తానని సురేష్ తెలిపారు.

# విద్యుత్ ఉద్యోగులకు ఉత్తమ అవార్డులు ఇవ్వరా



భూపాలపల్లి, నేటిధాత్రి: విద్యుత్ శాఖలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తూ సేవలందిస్తున్న ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగి అవార్డులు ఇవ్వాలని తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం 82, టీజీఎన్‌పీడీసీఎల్ కార్యనిర్వాహణ అధ్యక్షుడు, భూపాలపల్లి జిల్లా టీజీఏఈ జాక్ చైర్మన్ నాగుల తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న ఆర్టిజన్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, విద్యుత్ ఉపకేంద్రాల సిబ్బంది సేవలను గుర్తించకపోవడం బాధాకరమన్నారు. ఇతర జిల్లాల్లో ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలు అందిస్తున్నా భూపాలపల్లి జిల్లాలో మాత్రం విద్యుత్ ఉద్యోగులకు గుర్తింపు దక్కడం లేదని ఆరోపించారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదన్నారు. క్షేత్రస్థాయి ఉద్యోగుల సేవలను గుర్తించి పురస్కారాలు అందించాలని కోరారు. సంఘం కన్వీనర్లు మొత్కూరి కోటి, తిప్పారపు రాజు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిళ్లు అందించిన ఉపాధ్యాయురాలు



జహీరాబాద్, నేటిధాత్రి: ఝరాసంగం మండలం దేవరంపల్లి నుంచి ఈదులపల్లి జెడ్పీహెచ్ఎస్‌కు కాలినడకన వస్తున్న ఇద్దరు విద్యార్థుల ఇబ్బందిని గుర్తించిన ఉపాధ్యాయురాలు ఇందిర సొంత నిధులతో సైకిళ్లు కొనుగోలు చేసి అందించారు. పదవీ విరమణకు చేరువలో ఉన్న ఆమె విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో ఈ సాయం చేశారు. ఉపాధ్యాయురాలి సేవాభావాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## అప్పలరావుపేటలో పదో తరగతి టాపర్లకు ప్రోత్సాహక బహుమతులు



నెక్కొండ, నేటిధాత్రి: అప్పలరావుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పదో తరగతిలో మండలస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆడెపు ఇందుకు రూ.6,116, దుండి లతికకు రూ.3,616 ప్రోత్సాహక నగదు బహుమతులు అందించారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొండపర్తి రవీందర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు మడత శ్రీనివాస్, ఉపాధ్యాయుడు సాంబారి వెంకట్రాజం సైతం ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని సర్పంచ్ ఊడుగుల అశోక్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య స్ఫూర్తితో మెకానికుల హక్కుల కోసం పోరాటం



మంచిర్యాల, నేటిధాత్రి: మంచిర్యాల టూ వీలర్ మెకానిక్ అండ్ వర్క్స్ సొసైటీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూనియన్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం మెకానికుల సమస్యలు, సంక్షేమంపై చర్చించారు. సొసైటీ అధ్యక్షుడు కర్ణకంటి రవీందర్ మాట్లాడుతూ మెకానికులు కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మెకానికుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, అసంఘటిత కార్మికులుగా గుర్తించడంతో పాటు సంక్షేమ పథకాలు, సామాజిక భద్రత, వృత్తి శిక్షణ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు, మెకానికులు పాల్గొన్నారు.

## టాక్సీ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



భూపాలపల్లి, నేటిధాత్రి: భూపాలపల్లి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షుడు రడపాక రమేష్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, టాక్సీ డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరకాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పరకాల, నేటిధాత్రి: పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి డి.ఎస్. వెంకన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్థానిక జడ్పీహెచ్ఎస్ పరకాల పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆర్డీఓ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరకాల తహసీల్దార్ టి. విజయలక్ష్మి, డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ విజయశ్రీ, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవల్లో విశిష్ట కృషి..
# ఫార్మసిస్ట్ రమేష్‌కు ఘన సత్కారం



పరకాల, నేటిధాత్రి: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో విశిష్ట కృషి చేస్తున్న పరకాల ప్రభుత్వ ఆసుపత్రి గ్రేడ్-1 ఫార్మసిస్ట్ రమేష్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఘనంగా సత్కరించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆయనకు ప్రశంసా పురస్కారం అందించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న రమేష్ సేవలను అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. వైద్య రంగంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ఈ సందర్భంగా అవార్డులు అందజేశారు. తన సేవలను గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సత్కరించడం పట్ల ఫార్మసిస్ట్ రమేష్ ఆనందం వ్యక్తం చేశారు. తనను ప్రోత్సహించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# సంకల్ప బలంతో సహకార సంఘాలకు లాభాల బాట.

▶▶నష్టాల్లో ఉన్న సంఘాలను ప్రగతి పథంలో నడిపించిన శివకుమార్: ఎమ్మెల్యే మాణిక్‌రావు ప్రశంస....



జహీరాబాద్, నేటిధాత్రి: ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పం, అంకితభావం ఉంటే ఎంతటి క్లిష్టమైన వ్యవస్థనైనా అభివృద్ధి పథంలో నడిపించవచ్చని మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ మల్కాపురం శివకుమార్ నిరూపించారని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. చీలమామిడి పంచాయతీ పరిధిలోని అనంతసాగర్ శివారులో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ఏడాకులపల్లి " పిఏసిఎస్ " భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా శివకుమార్ నాయకత్వాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. గతంలో నష్టాల ఊబిలో కూరుకుపోయి, నిరుపయోగంగా మారిన ఏడాకులపల్లి సొసైటీతో పాటు జశీఎఎఱఅవస వీవఘుని ణఱర్‌తీఅష్‌ డీసీఎంఎస్‌,ను శివకుమార్ తన సమర్థవంతమైన నాయకత్వంతో లాభాల బాట పట్టించారని మాణిక్‌రావు పేర్కొన్నారు. సహకార సంఘాలను కేవలం లాభాలకే పరిమితం చేయకుండా, పలువురికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఆదర్శంగా తీర్చిదిద్దారని కొనియాడారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఎరువులు, విత్తనాలు, రుణ సదుపాయాలను సకాలంలో అందించడంలో శివకుమార్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. రైతుల అవసరాలను గుర్తించి వారికి నిరంతరం సహకారం అందించడంతో సంస్థలు అభివృద్ధి చెందాయని అన్నారు. ఇలాంటి అంకితభావం, సేవా దృక్పథం కలిగిన నాయకత్వం అన్ని సహకార సంఘాల్లో ఉంటే రైతులకు ఎలాంటి లోటు ఉండదని ఎమ్మెల్యే మాణిక్‌రావు పేర్కొన్నారు. రైతులు సహకార సంఘాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు వెంకటేశం, సర్పంచులు విష్ణువర్ధన్ రెడ్డి, జైరాజ్, కృష్ణ, నర్మధరణి – రాజు కుమార్, సంగమణి– నాగేశ్వర్, రవి పాటిల్, కేతకీ ఆలయ మాజీ చైర్మన్లు నరసింహ గౌడ్, నీల వెంకటేశం, ఏఎంసి మాజీ చైర్మన్ గుండప్ప, మాజీ ఎంపీపీ విజయకుమార్, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీ లు, నాయకులు బసవరాజు పాటిల్, వీరన్న పాటిల్, సొసైటీ సభ్యులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాస్కర్‌రావుకు ఘన సన్మానం



గణపురం, నేటిధాత్రి: గణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన తాళ్లపల్లి భాస్కర్‌రావును శనివారం మండల కేంద్రంలో పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్యాల దేవేందర్‌రావు, విడిదినేని అశోక్, నారగాని దేవేందర్‌గౌడ్, బోనాల రాజమౌళి, వడ్లకొండ నారాయణగౌడ్, దూలం కుమారస్వామిగౌడ్, బత్తిని శివశంకర్‌గౌడ్, గుర్రం తిరుపతిగౌడ్, గుజ్జ గంగాధర్‌రావు, దూడపాక దుర్గయ్య, దూడపాక శ్రీనివాస్, బండి తిరుపతి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సిరికొండ ప్రశాంత్ జన్మదిన వేడుకలు



గణపురం, నేటిధాత్రి: గణపురం మండల కేంద్రంలో శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి తనయుడు, బీఆర్ఎస్ యువజన నాయకుడు సిరికొండ ప్రశాంత్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. చిరు వ్యాపారులకు గొడుగులు అందజేశారు. పలువురు నాయకులు ప్రశాంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రత్న రవి, గంజి జన్నయ్య, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, పాసికంటి రామకృష్ణ, కట్ల శంకరయ్య, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# సాతారం పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



మల్లాపూర్, నేటిధాత్రి: మండలంలోని సాతారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను సర్పంచ్ పోతవేని నారాయణగౌడ్ ప్రారంభించారు. ప్రభుత్వం అందించిన నాలుగు కంప్యూటర్లతో ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఆధునిక సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సర్పంచ్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అంబటి భూమేశ్వర్, ఉప సర్పంచ్ బేతి జగన్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ కటకం బుచ్చిరెడ్డి, ఏఏపీసీ చైర్మన్ నిఘా శ్యామలతో పాటు ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ప్రతిభ వెలికితీతకే మెరిట్ అవార్డులు



జహీరాబాద్, నేటిధాత్రి: విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని కెనరా బ్యాంకు మేనేజర్ పృధ్విరాజ్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శేఖపూర్ జడ్పీహెచ్ఎస్‌లో ఎస్సీ, ఎస్టీ మెరిట్ విద్యార్థులకు కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఒక్కొక్క విద్యార్థికి రూ.5 వేల చొప్పున పురస్కారం అందించారు. వచ్చే ఏడాది కూడా శేఖపూర్ పాఠశాల విద్యార్థులకు అవార్డులు అందజేస్తామని పృధ్విరాజ్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చేఫ్మోద్దీన్, హెచ్ఎం సంగయ్య, ఫీల్డ్ ఆఫీసర్ అజయ్ విశ్వకర్మ, బ్యాంకు అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## కొత్త బీమా వచ్చే వరకు రైతు కుటుంబాలకు భరోసా కల్పించాలి



నడికూడ, నేటిధాత్రి: రైతు బీమా పథకాన్ని ఎలాంటి విరామం లేకుండా కొనసాగించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు కుటుంబానికి అండగా నిలిచే రూ.5 లక్షల బీమా రక్షణ అత్యవసరమన్నారు. 2025--26 బీమా కాలపరిమితి ముగియనున్న నేపథ్యంలో 2026--27కు సంబంధించి ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని కోరారు. కొత్త కుటుంబ జీవిత బీమా పథకం అమల్లోకి వచ్చే వరకు రైతు కుటుంబాలకు బీమా రక్షణలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. ఇప్పటికే రైతు బీమాలో ఉన్న కుటుంబాలకు నష్టం జరగకుండా ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని కిషన్‌రావు కోరారు.

# దేవాదుల పూర్తి.. తుంగతుర్తికి గోదావరి జలాలు





సూర్యాపేట, నేటిధాత్రి: దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని పూర్తిస్థాయిలో కార్యరూపంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సూర్యాపేటలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. దేవాదుల ఫేజ్--6ను ప్రభుత్వ పదవీకాలంలోనే పూర్తి చేసి తుంగతుర్తి నియోజకవర్గానికి గోదావరి జలాలను అందిస్తామని స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లాలో రూ.2,392 కోట్లతో చేపడుతున్న మూడు ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల ద్వారా సుమారు 77 వేల ఎకరాలకు నీరు అందే అవకాశం ఉందన్నారు. రైతు సంక్షేమం, ఆహార భద్రతకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. జిల్లాలో 5.82 లక్షల ఎకరాల ఆయకట్టును మరింత బలోపేతం చేసేందుకు సాగునీటి మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ కె.నరసింహతో పాటు అధికారులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య వేడుకల్లో వై. నరోత్తం



జహీరాబాద్, నేటిధాత్రి: 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం పార్టీ నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, శివకుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్.గోపాల్, ఎం.డి.సలీమ్, హసన్ పర్వాన్, చెంగల్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ తహసీల్దార్‌గా మంగ



నడిగూడెం, నేటిధాత్రి: నడిగూడెం మండల తహసీల్దార్ మంగ జిల్లా ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ తహసీల్దార్ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించినందుకు ఆమెను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. మంగను అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది అభినందించారు.

# అమరుల త్యాగాలు మరువలేనివి



**స్వాతంత్ర్య స్ఫూర్తితో అభివృద్ధి వైపు అడుగులు వేయాలి..**

మంచిర్యాల, నేటిధాత్రి: స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌రావు అన్నారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రగతి సందేశాన్ని అందించారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. జిల్లాలోని 892 స్వయం సహాయక సంఘాలకు రూ.100.10 కోట్ల బ్యాంకు రుణ అనుసంధానానికి సంబంధించిన చెక్కును అందించారు. పీఎంఎఫ్ఎంఈ పథకం కింద 18 మంది లబ్ధిదారులకు రూ.46.72 లక్షల చెక్కులు పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ ఎ.భాస్కర్, అదనపు కలెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## మహాత్ముల ప్రాణత్యాగమే మన స్వాతంత్ర్యం



మెట్‌పల్లి, నేటిధాత్రి: ఎందరో మహాత్ములు, స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని టీయూడబ్ల్యూజే--ఐజేయూ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహనీయుల పోరాట స్ఫూర్తి, దేశభక్తి, ప్రజాస్వామ్య విలువలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దేశాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని అన్నారు. దేశ సమగ్రత, ఐక్యత, శాంతి, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ఉత్తమ సేవలకు గుర్తింపు



**చెన్నూరు సీఐ బాన్సీలాల్‌కు ప్రశంసా పత్రం**

మంచిర్యాల,నేటిధాత్రి: విధి నిర్వహణలో అంకితభావం, వృత్తి నైపుణ్యం,క్రమశిక్షణతో పాటు సమాజానికి అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా చెన్నూరు సీఐ బాన్సీలాల్ ప్రశంసా పత్రం అందుకున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 15న రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా సీఐ బాన్సీలాల్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పోలీస్ శాఖలో విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడం,విధుల పట్ల నిబద్ధత,అంకితభావం, క్రమశిక్షణను ప్రదర్శించడం వంటి అంశాలను గుర్తిస్తూ ఈ ప్రశంసా పత్రాన్ని అందించినట్లు అధికారులు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రం లభించడంతో సీఐ బాన్సీలాల్‌కు పోలీస్ అధికారులు,సిబ్బంది అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# సీఎం సభను విజయవంతం చేయాలి



**పరకాల, నేటిధాత్రి:** పరకాలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించనున్న సభను భారీ జనసమూహంతో విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం సభ స్థలాన్ని ఎస్సీసెల్ జిల్లా చైర్మన్ ఆరూరి సాంబయ్య, పరకాల నాయకులతో కలిసి పరిశీలించారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలని సర్పంచ్ అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలు సాధించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# అమరుల త్యాగాలు చిరస్మరణీయం



**గుండాల, నేటిధాత్రి:** గుండాల మండల కేంద్రంలో నవచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువజన సంఘం కార్యదర్శి మండలోజు వినయ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధన కోసం అమరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, మన్యం తిరుగుబాటు వంటి పోరాటాలు స్వాతంత్ర్య సాధనలో కీలక ఘట్టాలని పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల విజేతలకు ప్రిన్సిపాల్ కృష్ణయ్య, యువజన నాయకులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువులో రాణించాలని యువజన సంఘం నాయకులు సూచించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు డాక్టర్ దశరథ్‌కు ప్రశంసా పత్రం

**కోదాడ, నేటిధాత్రి:** విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న కోదాడ ఏరియా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జె. దశరథ్‌కు ప్రశంసా పురస్కారం లభించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా యంత్రాంగం తరఫున కలెక్టర్ తేజ నందలాల్ పవార్ చేతుల మీదుగా ఆయనకు ప్రశంసా పత్రం అందజేశారు. ఆస్పత్రి పరిపాలన, వైద్య సేవల నిర్వహణలో



చూపిన అంకితభావం, ప్రత్యేక చొరవను గుర్తించి ఈ పురస్కారం అందించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, సహచరులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు డాక్టర్ దశరథ్‌ను అభినందించారు.

# ఘనంగా భవన నిర్మాణ కార్మికుల స్వాతంత్ర్య వేడుకలు

**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు లేబర్ అడ్డా వద్ద ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు పసుల అన్నస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పశువుల సంత సమీపంలో భవన నిర్మాణ కార్మికుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ వినోద్‌కుమార్



ప్రారంభించారు. కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కార్యాలయం ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి తాడిశెట్టి మహేందర్, కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నడికూడ, నేటిధాత్రి:** నడికూడ మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాణి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించగా పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామకృష్ణ, ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షుడు నారగాని రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



రైతువేదికలో మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్, పశువైద్యశాలలో వైద్యాధికారి శ్రీరామ్, గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ కుడ్ల మలహల్‌రావు, జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఎంఈఓ హనుమంతరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# గుట్ట ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా లింగ సత్యం

**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** యాదగిరిగుట్ట పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడి ఎన్నిక సమావేశం కె.ఎం. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ప్రస్తుత అధ్యక్షుడు బెజుగం శివకుమార్ స్వచ్ఛందంగా పదవికి రాజీనామా చేయడంతో ఎన్నిక నిర్వహించారు. ఆర్యవైశ్య మహాసభ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు బెజగం సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా లింగ సత్యం, కార్యదర్శిగా కూరెల్లి





రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. త్వరలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వర్తక సంఘాల నాయకులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు స్మార్ట్ రేషన్ కార్డులే భరోసా

**క్యూఆర్ కోడ్‌తో ట్యాంపర్ ప్రూఫ్ కార్డులు.. పారదర్శకంగా ప్రభుత్వ పథకాల అమలు..**

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌రావు...**

**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత పారదర్శకంగా,అవకతవకలకు తావులేకుండా అందించేందుకు క్యూఆర్ కోడ్ భద్రతతో కూడిన ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్,ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్‌రావు తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డీసీపీ ఎ.భాస్కర్, అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య,వి.రాములు,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ తదితరులతో కలిసి హర్కర వేణుగోపాల్‌రావు కార్యక్రమాన్ని ప్రారంభించారు.








**పారదర్శక పాలనకు స్మార్ట్ కార్డులు...** ఈ సందర్భంగా హర్కర వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని,అందులో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డులను అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు. సంగారెడ్డిలో ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించగా, దాని కొనసాగింపుగా మంచిర్యాల జిల్లాలో లబ్ధిదారులకు కార్డులను అందిస్తున్నామని తెలిపారు. జిల్లా అభివృద్ధిలో కలెక్టర్, అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధుల కృషి అభినందనీయమన్నారు.

**కోటి స్మార్ట్ కార్డుల పంపిణీ....** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కొత్త సాంకేతికతతో రూపొందించిన కార్డుల ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను మరింత పారదర్శకంగా అందించవచ్చన్నారు. మంచిర్యాల జిల్లా విద్యారంగంలోనూ పురోగతి సాధిస్తోందని, ర్యాంకింగ్‌లో రెండో స్థానంలో, విద్యార్థుల నమోదులో మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. ఆరు గ్యారంటీల అమలులో స్మార్ట్ రేషన్ కార్డులు కీలకంగా మారనున్నాయని పేర్కొన్నారు.

**జిల్లాలో 40,456 కొత్త రేషన్ కార్డులు...** జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ క్యూఆర్ కోడ్‌తో కూడిన ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా తొలుత 100 మంది లబ్ధిదారులకు కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లాలో నూతనంగా 40,456 రేషన్ కార్డులు జారీ చేసినట్లు వెల్లడించారు. రేషన్ కార్డుదారులకు ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. రైతులు పండించిన సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన లబ్ధిదారులు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందే అవకాశం ఉంటుందని, సాంకేతిక ఆధారంగా సేవలను మరింత పారదర్శకంగా అందించేందుకు ఇవి ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు.

**అర్హులందరికీ సంక్షేమ పథకాలు....** మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు మాట్లాడుతూ డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అట్టడుగు వర్గాల ప్రజలకు ఎలాంటి అవకతవకలు లేకుండా ప్రభుత్వ పథకాలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. సంగారెడ్డిలో ప్రారంభమైన కార్యక్రమానికి కొనసాగింపుగా జిల్లాలో 100 మంది లబ్ధిదారులకు కార్డులు అందించామని, అనంతరం మండలాల వారీగా పంపిణీ కొనసాగుతుందని తెలిపారు. రైతులు,మహిళలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని, నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. రేషన్ కార్డుల జారీతో పాటు ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు.



**స్మార్ట్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి..** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాలను అర్హులైన వారికి పారదర్శకంగా అందించడంలో స్మార్ట్ రేషన్ కార్డులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్లా రమ్య,జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు,మార్కెట్ కమిటీ చైర్మన్ బానేష్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి

**నేటి స్వేచ్ఛ వెనుక ఎన్నో త్యాగాలు, పోరాటాలు ఉన్నాయి**

**దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడు బాధ్యతతో భాగస్వామి కావాలి**

**మూడు ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

**జగిత్యాల, నేటిధాత్రి:** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ జగిత్యాల జిల్లాలోని మూడు



ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో, అనంతరం జెడ్పీ కార్యాలయంలో జిల్లా ప్రత్యేక అధికారి హోదాలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడం వెనుక ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల అపారమైన త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని అన్నారు. ఎన్నో కష్టాలను, అవరోధాలను ఎదుర్కొని, దేశం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం కేవలం హక్కులను అనుభవించడమే కాకుండా బాధ్యతలను నిర్వర్తించాల్సిన బాధ్యతను కూడా మనపై ఉంచిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మరింత బాధ్యతాయుతంగా, నిబద్ధతతో సేవలందించాలని, ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పనిచేయాలని సూచించారు. ప్రతి పౌరుడు తన విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ దేశ ప్రగతిలో భాగస్వామి కావాలని కోరారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ముందుకు సాగాలని, స్వాతంత్ర్య సమరయోధులు కలలుగన్న అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీట్ లాంగ్ టర్మ్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం:

**డెస్క్, నేటిధాత్రి:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి నిర్వహించే లాంగ్‌టర్మ్ నీట్ ఉచిత శిక్షణకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హన్మకొండ జిల్లా సమన్వయకర్త (డీసీవో) సుధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ ఫౌండేషన్ సీవోఈ చిలుకూరులో బాలురు, మహేంద్రహిల్స్ ఫౌండేషన్ సీవోఈలో బాలికలకు ఉచిత





శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. బాలురు, బాలికలకు 100 చొప్పున సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ బైపీసీ కోర్సులో ఉత్తీర్ణులైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. tgwreis.telangana.gov.in వెబ్‌సైట్‌లో ఉచితంగా ఈ నెల 22 లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# 24వ డివిజన్‌లో ఘనంగా జెండా వందనం

**దాచేపల్లి సీతారాం ఆధ్వర్యంలో వేడుకలు**

**వరంగల్, నేటిధాత్రి:** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 24వ డివిజన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ ఇన్‌చార్జి దాచేపల్లి సీతారాం





ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, ప్రముఖులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ చిన్నారులకు మిఠాయిలు, చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు.

# పంద్రాగస్టు ప్రశంసా పత్రాలు..

**కష్టపడిన వారికి గుర్తింపు ఏదీ?**

**వరంగల్, నేటిధాత్రి:** దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వరంగల్ జిల్లాలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తూ విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులను గుర్తించి రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలతో సత్కరించారు. అయితే ఈసారి ప్రశంసా పత్రాల ఎంపికలో కొన్ని శాఖలకు తగిన ప్రాధాన్యం దక్కలేదనే ఆవేదన ఉద్యోగ వర్గాల్లో వ్యక్తమవుతోంది.





**103 మందికి ప్రశంసా పత్రాలు.. పోలీసులకే సగం?....** వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఈసారి మొత్తం 103 మందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇందులో దాదాపు సగం మంది వరకు పోలీసు శాఖకు చెందిన వారే ఉన్నట్లు ఉద్యోగ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని పెద్ద సంఖ్యలో గుర్తించడం పట్ల అభ్యంతరం లేకపోయినా.. మిగిలిన శాఖల్లో కష్టపడి పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా అదే స్థాయిలో ప్రాతినిధ్యం కల్పించి ఉంటే బాగుండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**ప్రశంసా పత్రం.. చిన్న గుర్తింపు కాదు.....** ప్రశంసా పత్రం వల్ల ఉద్యోగికి ఎలాంటి అదనపు ఆర్థిక ప్రయోజనం, ఇంక్రిమెంట్ లభించదు. అయినప్పటికీ జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందుకునే ఆ గుర్తింపు ఉద్యోగికి ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది. తాను చేస్తున్న పనిని ప్రభుత్వం, అధికారులు గుర్తించారనే భావన కలుగుతుంది. దీంతో మరింత అంకితభావంతో పనిచేయాలనే స్ఫూర్తి పెరుగుతుంది.

**ఎస్ఐఆర్ (SIR) లో రాత్రింబవళ్లు..** ఇటీవల రెవెన్యూ శాఖలో ఎస్ఐఆర్ ప్రక్రియ సందర్భంగా పలువురు ఉద్యోగులు రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తూ తీవ్రంగా శ్రమించారు. అదనపు పనిభారం ఉన్నప్పటికీ అప్పగించిన బాధ్యతలను పూర్తి చేసేందుకు కష్టపడ్డారు. అలాంటి వారిలో కొందరినైనా గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాలతో సత్కరించి ఉంటే మరింత ఉత్సాహం కలిగేదని ఉద్యోగులు చెబుతున్నారు.

**బీఎల్ఓల సేవల సంగతేంటి?.....** ఎన్నికల ప్రక్రియలో కీలకంగా వ్యవహరించే బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) కూడా క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేస్తుంటారు. ఓటర్ల జాబితా సవరణలు, ఇంటింటి పరిశీలన, ఓటర్ల వివరాల నమోదు, మార్పులు, చేర్పులు తదితర పనుల్లో వీరి పాత్ర కీలకం. అదనపు పని భారం ఉన్నప్పటికీ విధులు నిర్వర్తిస్తున్న బీఎల్ఓల్లో అత్యుత్తమంగా పనిచేసిన వారిని గుర్తించి ప్రశంసా పత్రాలు అందజేస్తే బాగుండేదని పలువురు ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు.

**అంగన్వాడీలను కూడా గుర్తిస్తే బాగుండు..** గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సేవలు అందిస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అంగన్వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారు. క్షేత్రస్థాయిలో నిరంతరం సేవలందిస్తున్న అంగన్వాడీ కార్యకర్తల్లో ఉత్తమంగా పనిచేస్తున్న వారిని గుర్తించి ప్రశంసా పత్రాలతో సత్కరిస్తే వారికి మరింత ప్రోత్సాహం లభించేదని ఉద్యోగ వర్గాలు పేర్కొంటున్నాయి.

**కొన్ని శాఖల్లో గుర్తింపు.. మరికొన్నింటిలో నిరాశ.....** పోలీసు శాఖకు చెందిన సిబ్బందికి పెద్ద సంఖ్యలో ప్రశంసా పత్రాలు దక్కగా.. మున్సిపల్, రెవెన్యూ, ఇతర శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు తమ కృషికి తగ్గ స్థాయిలో గుర్తింపు లభించలేదనే ఆవేదన కొందరిలో కనిపిస్తోంది. అన్ని శాఖల నుంచి సమాన ప్రాతినిధ్యంతో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేశారా? లేక కొన్ని శాఖలకు మాత్రమే ప్రాధాన్యం ఇచ్చారా? అనే చర్చ ఉద్యోగ వర్గాల్లో సాగుతోంది.

**ఎంపిక ప్రక్రియపై స్పష్టత ఇవ్వాలి....** ఉత్తమ ఉద్యోగుల ఎంపికకు నిర్దిష్ట ప్రమాణాలు ఉంటే వాటి ఆధారంగానే ఎంపిక జరిగిందా? కొన్ని శాఖల్లో ఎంపిక ప్రక్రియ జరగలేదా? అర్హులైన వారిని పరిగణనలోకి తీసుకోలేదా? అనే సందేహాలు ఉద్యోగుల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రశంసా పత్రాల ఎంపిక ప్రక్రియపై జిల్లా ఉన్నతాధికారులు స్పష్టత ఇస్తే బాగుంటుందని పలువురు కోరుతున్నారు.

**కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు అవసరం...** ప్రభుత్వ వ్యవస్థలో కింది స్థాయి ఉద్యోగులే ప్రజలకు నేరుగా సేవలు అందిస్తుంటారు. బీఎల్ఓలు, అంగన్వాడీ సిబ్బంది, రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల క్షేత్రస్థాయి ఉద్యోగులు కూడా ప్రభుత్వ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారు. పోలీసు శాఖ మాదిరిగానే వీరి సేవలను కూడా గుర్తించి తగిన ప్రాతినిధ్యం కల్పిస్తే ఉద్యోగుల్లో మరింత ఉత్సాహం పెరుగుతుంది. ప్రశంసా పత్రం కోసం ఉద్యోగులు కోరేది పెద్ద ప్రయోజనం కాదు.. తమ కష్టాన్ని అధికారులు గుర్తించారనే ఒక చిన్న భరోసా మాత్రమే. 103 మందిలో దాదాపు సగం మంది పోలీసు శాఖకు చెందిన వారే ఉన్న నేపథ్యంలో.. మిగిలిన శాఖల్లో కష్టపడి పనిచేస్తున్న ఉద్యోగుల సేవలను కూడా అధికారులు పరిగణనలోకి తీసుకుంటే, భవిష్యత్తులో ప్రతి ఉద్యోగి మరింత ఉత్సాహంగా పనిచేసే వాతావరణం ఏర్పడుతుందని ఉద్యోగ వర్గాలు ఆశిస్తున్నాయి.

# పాఠశాలకు వాటర్ డిస్పెన్సర్ అందజేత





**ఇబ్రహీంపట్నం, నేటిధాత్రి:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వర్షకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి మద్దెనపల్లి నగేష్, తన తల్లిదండ్రులు గంగాధర్, శోభల సౌజన్యంతో రూ.11 వేల విలువైన వాటర్ డిస్పెన్సర్‌ను బహుకరించారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించి వారి ఆరోగ్యానికి తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ విరాళం అందించినట్లు నగేష్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట్, ప్రధానోపాధ్యాయుడు రాజేందర్, ఉపసర్పంచ్ జయ, గ్రామస్థులు నగేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం.. ములుగు సమగ్రాభివృద్ధే లక్ష్యం: మంత్రి సీతక్క




ములుగు, నేటిధాత్రి:
భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. విచ్చేసిన జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, విద్యార్థులకు పాత్రికేయులకు నా హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. సుదీర్ఘ పోరాటాలు, ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాలతో బ్రిటిష్ సామ్రాజ్య పాలన అంతమై భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఈ శుభాతరుణాన దేశభక్తుల త్యాగనిరతిని, ధైర్యశక్తి, సామర్థ్యాలను స్మరించుకుంటూ ఆ మహానుభావుల కలలుగన్న భారతావనిని నిర్మించటానికి మనమందరము పునరంకితమవుదాం.
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పలు కీలక కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డులు క్యూ ఆర్ కోడ్ తో కలిగియున్న వాటిని ఈ రోజు నుండే పంపిణీకి శ్రీకారం చుడుతున్నాం. లబ్ధిదారులకు ఆహార భద్రతను మరింత పటిష్టం చేస్తున్నాం. అదేవిధంగా చేయూత పింఛన్లను అర్హులైన లబ్ధిదారులకు విస్తరిస్తున్నాం. ఆగస్టు 16వ తేదీన మన ములుగు జిల్లా మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ వనదేవతల సన్నిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు అర్హులైన లబ్ధిదారులకు చేయూత పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేసి, రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగా తలసేమియా, సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్న వారికి కూడా పింఛన్ ప్రయోజనం కల్పిస్తూ ఆర్థిక భరోసా అందిస్తున్నాము.
ఈ క్రమంలో ప్రజా ప్రభుత్వ పాలనలో సమాజంలోని అన్ని వర్గాలకు పారదర్శకత పాలన, స్వేచ్ఛ సామాజిక న్యాయం సమాన అవకాశాలు కల్పించాలని, ధృడ సంకల్పంతో ముందుకు సాగుతుంది. ఈ సంధర్భంగా ప్రజాప్రభుత్వం ద్వారా ములుగు జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్లుప్తంగా మీ ముందుంచుతున్నాను.

### మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం:
తెలంగాణ ఆడబిడ్డలను మహాలక్ష్ములను చేయాలన్నదే ప్రభుత్వ ఆలోచన. పైసా ఖర్చు లేకుండా మహిళలు ఆర్టీసి బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు అందులో భాగంగానే జిల్లాలో ఇప్పటి వరకు 2 కోట్ల 6 లక్షల 45 వేల పైగా మంది మహిళలకు 147 కోట్ల 61 లక్షల పైగా రూపాయలను ఖర్చు చేయడం జరిగినది.

### 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా పథకం:
నిరంతరం పెరుగుతున్న గ్యాస్ సిలిండర్ ధరలతో మహిళలు ఆర్థిక భారంతో చాలా ఇబ్బందులకు గురయ్యారు. ఈ సమస్యను శాశ్వతంగా తొలగించేందుకు ప్రజా ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా పథకాన్ని ప్రారంభించింది. మన జిల్లాలో 50 వేల 136 కుటుంబాలకు, 3 లక్షల 17 వేల 469 గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేసి, 9 కోట్ల 14 లక్షల 63 వేల రూపాయల సబ్సిడీ సొమ్మును జమచేశాం.

### గృహజ్యోతి పథకం:
రాష్ట్రంలోని పేదలకు, వెనుకబడిన వర్గాల ప్రజల గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించింది. జిల్లాలో ఈ పథకం కింద 46 వేల 357 జీరో బిల్లులు జారీచేయడం జరిగింది. ప్రభుత్వం విద్యుత్ పంపిణీ సంస్థలకు 34 కోట్ల 7 లక్షల రూపాయలను చెల్లించడం జరిగింది.

### విద్యుత్ శాఖ :
జిల్లాలో గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు 24 గంటల విద్యుత్ సరఫరా కొనసాగుతోంది. విద్యుత్ మౌలిక వసతుల బలోపేతంలో భాగంగా 35 నూతన 33/11 కేవీ సబ్జెస్టేషన్లకు అనుమతులు లభించగా, 12 సబ్జెస్టేషన్లకు 41 కోట్ల 88 లక్షలతో పనులు చేపట్టడం జరిగింది.

### ఇందిరమ్మ ఇండ్లు :
"గుడిసె లేని తెలంగాణ" లక్ష్యంతో పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. అర్హులైన నిరుపేద కుటుంబాలకు పక్కా గృహాలను నిర్మించి భద్రతపరమైన జీవనానికి భరోసా కల్పిస్తోంది. ప్రతి పేద కుటుంబానికి సొంతింటి గౌరవం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇప్పటివరకు కేటాయించిన 5 వేల 194 గృహాలకు, 4 వేల 956 గృహాలకు మార్కింగ్ పూర్తి చేశాం. 1636 గృహాల నిర్మాణం పూర్తికాగా, 1600 కుటుంబాలు గృహ ప్రవేశాలు చేసి సొంతింటి కలను నెరవేర్చుకున్నారు. ఈ సంవత్సరంలో ప్రతి నియోజకవర్గానికి మరో 2 వేల గృహాలను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

### వైద్య,ఆరోగ్య శాఖ :
ఏజెన్సీ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో, ములుగు ఏరియా సామాజిక ఆసుపత్రిలో ఒక కోటి వ్యయంతో ల్యాప్రోస్కోపి, సి ఆర్మ్ వంటి ఆధునాతన వైద్య పరికరాల సదుపాయాలతో, యు డి ఐ డి కేంద్రంతో పాటు 20లక్షల నిధులతో ఆర్థో, గైనిక్, జనరల్ సర్జరీ, ఈ ఎన్ టి విభాగాలకు సంబంధించిన నాలుగు ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఏటూరునాగారంలో 100 పడకల ఆసుపత్రిలో సేవలు అందిస్తుండగా, కొత్తగా మరో 50 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం కొనసాగుతోంది. అత్యవసర వైద్య సేవలు, డయాలసిస్, ప్రత్యేక వైద్య చికిత్సలతో పాటు నవజాత శిశు సంరక్షణ, పోషకాహార పునరావాస సేవలను అందిస్తున్నాం. రూ.23 కోట్లతో నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభానికి సిద్ధంగా ఉండగా, 2 కోట్ల 50 లక్షల విలువైన వైద్య పరికరాలతో త్వరలో డయాలిసిస్, కంటి శస్త్రచికిత్స సేవలను అందుబాటులోకి తీసుకురానున్నాము. జిల్లాలో 73 వేల 444 మంది చిన్నారులకు పోలియో చుక్కలు, జాతీయ టీకాల కార్యక్రమం కింద గర్భిణులు, చిన్నారులకు వంద శాతం టీకాలు ఇవ్వడం జరిగినది. తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా 73 వేల 416 మందికి, 12 లక్షల 14 వేల 846 టెస్టులు చేయడం జరిగినది.

### మహిళా, శిశుసంక్షేమ శాఖ :
"అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల బంగారు భవిష్యత్తుకు తొలి మెట్టు' అనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం వాటి బలోపేతానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోంది. చిన్నారులకు పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్యతో పాటు గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా జిల్లాలో ఖాళీగా ఉన్న 95 అంగన్వాడీ టీచర్లు, 329 ఆయాల ఉద్యోగాల భర్తీకి నియామక ప్రక్రియ కొనసాగుతోంది. ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా 8 వేల 118 మంది గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం ఇవ్వడం జరుగుతుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధుల క్రింద 25 అంగన్వాడీ భవనాలు మంజూరు చేయడం జరిగినది. మిషన్ వాత్సల్య పథకం ద్వారా జిల్లాలోని బాల బాలికల సంరక్షణ కోసం 171 గ్రామాల్లో బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి సమావేశాలు నిర్వహిస్తూ, స్పాన్సర్షిప్ పథకం ద్వార 71 మంది పిల్లలకు ప్రతి నెల 4,000 అందిస్తున్నాం. జిల్లాలోని దివ్యాంగులకు14 మందికి స్కూటీలు, 7 ల్యాప్ టాప్ లు స్మార్ట్ఫోన్లు, ట్యాబ్ల పంపిణీ చేశాం.

### జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ:
జిల్లాలో చేయూత పెన్షన్ పథకం ద్వారా 37 వేల 353 మంది లబ్ధిదారులకు 9 కోట్ల 7 లక్షల రూపాయలను ప్రతి నెల పెన్షన్ చెల్లించడం జరుగుతుంది. జిల్లాలో 9 మండల సమాఖ్యలు, 341 గ్రామ సంఘాలు, 7 వేల 314 స్వయం సహాయక సంఘాలలో 69 వేల 563 మంది మహిళా సభ్యులుగా ఉన్నారు. 2026-27 సంవత్సరానికి బ్యాంకు లింకేజీ కింద 984 సంఘాలకు 79 కోట్ల 58 లక్షల రుణాలను, స్త్రీనిధి ద్వారా 90 సంఘాలకు 3 కోట్ల 76 లక్షల రుణాలను అందించాం. ఇందిరమ్మ గృహ పథకం కింద 2189 మంది మహిళసభ్యులకు 22 కోట్ల 87 లక్షల రుణాలు పంపిణీ చేయడం జరిగింది. చేయూత పింఛన్ల కింద జిల్లాలో 37 వేల 353 మందికి వివిధ విభాగాల్లో ప్రతి నెలా పింఛన్లు అందచేస్తున్నాం. 82 వేల 869 ఇందిరమ్మ చీరలను మహిళసభ్యులకు పంపిణీ చేశాం. జిల్లాలోని 171 గ్రామాల్లోమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేయబడుతున్నది. జిల్లాలో 82 వేల 29 కుటుంబాలకు జాబ్ కార్డులు జారీ చేయగా, ఒక లక్ష 69 వేల 585 మంది కూలీలు ఉన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 33 వేల 50 కుటుంబాలకు చెందిన 52 వేల 626 మంది కూలీలకు 10.79 లక్షల పనిదినాలు కల్పించి, ఇందుకోసం 29 కోట్ల 19 లక్షలను కూలీల వేతనాలు చెల్లించి, 7 కోట్ల 8 లక్షలను మెటీరియల్ వ్యయంగా ఖర్చు చేయడం జరిగింది. స్వచ్ఛ భారత్ మిషన్ కింద జిల్లాలో 35 వేల 356 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి వంద శాతం లక్ష్యాన్ని సాదించడం జరిగింది.

### నీటి పారుదల శాఖ:
జిల్లాలో ఒక లక్ష 12 వేల 468 ఎకరాల ఆయకట్టులో భారీ, మధ్య, చిన్న నీటి వనరుల ప్రాజెక్టులు కలవు. యాసంగి పంట సాగుకు 53 వేల 711 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు సరఫరా చేయడం జరిగింది. పోట్లపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను చేపట్టుటకు 143 కోట్ల 40 లక్షలను మంజూరు చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా 7 వేల 556 ఎకరాల ఆయకట్టు అందించుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. 2027 గోదావరి పుష్కరాల సంధర్భంగా 8 కోట్ల నిధులతో మంగపేట పుష్కర ఘాట్ నిర్మాణం చేయడం జరుగుతుంది.

### మిషన్ భగీరథ :
బల్క్ సరఫరా త్రాగునీటి కోసం ఐదు ట్రిట్మెంట్ ప్లాంట్లు, పాలంపేట, రొహీర్, కమలాపూర్, పూసూరు, పాలేరు నుండి 981 కిలోమీటర్ల పైప్లైన్ పూర్తి చేసి 485 ఆవాసాలకు త్రాగునీరు సరఫరా చేయడం జరుగుతుంది. జిల్లాలో 1252.74 కిలోమీటర్ల పైప్లైన్ పూర్తి చేసి, 83 వేల 956 గృహాలకు నల్లా కనెక్షన్లు ఏర్పాటు చేసి అన్నీ అవాసలకు మిషన్ భగీరథ సురక్షిత మంచి నీరు అందిస్తున్నాం.

### వ్యవసాయ శాఖ:
ఏ పనైనా ఆగవచ్చు కానీ వ్యవసాయం ఆగదు అన్న మన దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారి మాటలను ప్రజా ప్రభుత్వం బలంగా విశ్వసిస్తోంది. రైతు సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, రైతులకు పెట్టుబడి సాయం నుంచి పంటకు గిట్టుబాటు ధర వరకు అన్ని విధాలుగా అండగా నిలుస్తూ అన్నదాతల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఎల్నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు భవిష్యత్తులో వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో, రైతులు ఇప్పటి నుంచే నీటి పొదుపు, పంటల వైవిధ్యం, వర్షాధార పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. వాతావరణ మార్పులకు అనుగుణంగా సాంప్రదాయ పంటలను పునరుద్ధరించడంతో పాటు తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహించడం ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం, భవిష్యత్తుకు భరోసా కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా రైతు అవగాహన కార్యక్రమాలు, రైతు సదస్సులు నిర్వహిస్తూ, సాంప్రదాయ పంటల సాగు, పంటల వైవిధ్యం, నీటి సమర్థ వినియోగం, వర్షపు నీటి సంరక్షణపై రైతులను చైతన్యపరుస్తున్నాం. రైతు భరోసా పథకం ద్వారా యాసంగిలో 88 వేల 138 మంది రైతులకు 106 కోట్ల 8లక్షల రూపాయలను, వానాకాలానికి 80 వేల 828 మంది రైతులకు 100 కోట్ల 30లక్షల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశాం.

### ఉద్యానవన శాఖ:
ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా రైతులకు ప్రతి ఎకరానికి దాదాపు లక్షా యాభై వేల రూపాయల వరకు నికర ఆదాయం వస్తుందనే అంశాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు రైతులకు మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలపై ఉద్యానవన శాఖ భారీ సబ్సిడీ అందిస్తున్నది. సమీకృత ఉద్యాన అభివృద్ధి పథకం ద్వారా ఒక కోటి 23 లక్షల 43 వేల నిధులతో 1069.15 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం. రక్షిత సాగు, ఉద్యాన యాంత్రీకరణకు చర్యలు చేపట్టాం. తెలంగాణ సూక్ష్మ నీటిపారుదల పథకం ద్వారా 32 మంది లబ్దిదారులకు 86.75 ఎకరాల్లో 14 లక్షల 62 వేల సబ్సిడీ తో బిందు తుంపర్ల సేద్య పరికరాలను సరఫ చేశాం. సమీకృత జాతీయ నూనె గింజల, ఆయిల్పామ్ పథకం ద్వారా ఈ సంవత్సరం 289 మంది రైతులకు 904 ఎకరాల్లో ఆయిల్పామ్ సాగుక అనుమతులు ఇచ్చాం.

### పశువైద్య, పశుసంవర్ధక శాఖ:
జిల్లాలో ఒక లక్ష 5 వేల 789 పశువులకు వైద్య చికిత్సలు అందించడంతో పాటు 85 వేల 790 పశువులకు నట్టల నివారణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. పాడి పశువులకు 2 లక్షల 30 వేల పైగా గాలి కుంటూ, లంపి, గురక, జబ్బ వాపు టీకాలు వేయించడం జరిగింది. పశు పోషకులకు 75 శాతం సబ్సిడీపై 6.2 మెట్రిక్ టన్నుల పశుగ్రాస విత్తనాలనుపంపిణీ చేశాం.

### పౌర సరఫరాల శాఖ :
రేషన్ కార్డులు కలిగిన 2 లక్షల 94 వేల 897 మంది నిరుపేద వర్గాల కుటుంబాలకు 1933 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేయడం జరిగింది. జిల్లాలో ఇప్పటి వరకు యాసంగి సీజన్ పంటలకు కనీస మద్దతు ధర పై ఒక లక్ష 11 వేల 766 టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో 600 కోట్ల 48 లక్షల రూపాయలను జమ చేయడం జరిగింది. సన్న ధాన్యానికి 41 కోట్ల 94 లక్షల రూపాయలను బోనస్ చెల్లించాం.

### జిల్లా పంచాయతీ శాఖ:
జిల్లాలో 171 గ్రామ పంచాయతీలు, 1556 వార్డులు ఉన్నాయి. 146 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించి 146 మంది సర్పంచులు, 1290 మంది వార్డు సభ్యులు ఎన్నికయ్యారు. మంగపేట మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధుల కింద 22 కోట్ల 26 లక్షల నిధులను విడుదల చేశాం.

### పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ:
జిల్లాలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో రహదారులు, ప్రభుత్వ భవనాలు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి విస్తృతంగా పనులు చేపడుతున్నాం. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్లో 54 కోట్ల 44 లక్షలతో, 31.98 కిలోమీటర్ల మేర 8 రహదారి పనులకు టెండర్లు పూర్తి చేశాం. 5 కోట్ల నిధులతో ఇందిరా మహిళా శక్తి భవనాన్ని పూర్తి చేశాం. సి ఆర్ ఆర్ గ్రాంటు కింద 111 కోట్ల 4 లక్షలతో 111 రోడ్డు పనులను మంజూరు చేశాం, ములుగు గ్రామ పంచాయతీ పరిధి లో 36 కోట్ల 50 లక్షలు మంజూరు చేయగా, ఇంటర్నల్ సి సి రోడ్లు, సెంట్రల్ లైటింగ్ తో డబల్ లేన్ 06 రోడ్డు పనులు నిర్మాణ దశలో ఉన్నాయి. సి ఆర్ పి గ్రాంటు కింద 36 కోట్ల 36 లక్షలతో 770 ఇంటర్నల్ సి సి రోడ్డు పనులు మంజూరు చేయగా, అందులో 462 పనులు పూర్తి కాగా, మిగతా పనులు నిర్మాణ దశలో ఉన్నాయి. ఎస్ టి ఎస్ డి ఎఫ్ గ్రాంటు కింద 28. కోట్ల 70లక్షల తో 06 రోడ్డు పనులు మంజూరు చేశాం. ఎస్సీ ఎస్డీఎఫ్ పథకం కింద 10 కోట్ల 34 లక్షల అంచనా నిధులతో 209 రోడ్లు మంజూరు చేయగా, అందులో 30 రోడ్లు పూర్తిచేయబడి 103 రోడ్లు ప్రగతిలో ఉన్నవి. 3 కోట్లతో ములుగు, ఏటూర్ నగరం మండల హెడ్ క్వార్టర్లలో ముస్లిం కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. 7 కోట్ల 50 లక్షల తో ఐదు ఎంపీడీవో ఆఫీసు భవనాలు, ఒక కోటి 80 లక్షల తో రెండు పి ఆర్ సబ్ డివిజన్ ఆఫీసు భవనాలు, 4 కోట్లతో పి ఆర్ ఎస్ ఇ ఆఫీసు భవనం మంజూరు చేశాం.

### రహదారులు, భవనముల శాఖ :
జిల్లాలో తదితర పథకాల ద్వారా 95 పనులకు గాను 739 కోట్ల 53 లక్షల నిధులు మంజూరు చేశాం. 40 పనులు పూర్తి అయినవి. మిగతా పనులు పురోగతిలో ఉన్నవి. 63 కోట్ల 50 లక్షల నిధులతో నిర్మించిన సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయ భవనం (కలెక్టరేట్), రెసిడెన్షియల్ క్వార్టర్స్ రేపు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిచే ప్రారంభించుకోవడం జరుగుతుందని తెలుపుటకు సంతోషిస్తున్నాను.

### పాఠశాల విద్యాశాఖ :
జిల్లాలోని ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీలలో 18 వేల 261 మంది విద్యార్థులకు విద్యనభ్యసిస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే 512 మంది విద్యార్థులు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా అదనంగా పాఠశాలల్లో చేరారు. విద్యార్థులకు ఒక లక్ష 60 వేల పాఠ్యపుస్తకాలు, ఒక లక్ష 43 వేల నోట్బుక్స్, 29 వేల 121 వర్క్ బుక్స్ పంపిణీ చేయగా, 17వేల 454 మంది విద్యార్థులకు యూనిఫాంలు, బూట్లు, సాక్స్, బెల్ట్ లు అందచేయడం జరుగుతుంది. జిల్లాలోని 30 పాఠశాలలకు 96 కంప్యూటర్లు, ఫర్నిచర్ అందించాం. 421 పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ద్వారా 16 వేల 237 మంది విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నాం.

### ఇంటర్మీడియట్ విద్య :
జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 87 లక్షలతో మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు, డిజిటల్ బోధన, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర మౌలిక వసతులను మెరుగుపరుస్తూ, విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచేందుకు షెడ్యూల్ ప్రకారం తరగతులు నిర్వహిస్తూ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్లేస్మెంట్ సెల్ ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయి.

### మత్స్య శాఖ :
జిల్లాలోని 69 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలలో 4927 సభ్యులకు, వంద శాతం రాయితీ పై చేప, రొయ్య పిల్లలను పంపిణీ చేయడం జరుగుతుంది. 2026-27 సంవత్సరానికి కోటి 50 లక్షల చేప పిల్లల విడుదలకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం.

### జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంస్థ :
దళిత కుటుంబాల ఆర్థికాభివృద్ధి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. మినీ డెయిరీ పైలట్ ప్రాజెక్టు కింద 8 కోట్ల 16 లక్షల నిధులు మంజూరుకాగా, 7 కోట్ల 3లక్షలతో పాడి గేదెలను పంపిణీ చేయడంతో పాటు, మరో 100 యూనిట్లకు 200 పాడి గేదెల పంపిణీని త్వరలో చేయనున్నాం.

### పర్యాటక శాఖ:
ప్రకృతి అందాలు, చారిత్రక, ఆధ్యాత్మిక వైభవానికి నిలయమైన ములుగు జిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోంది. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం, మేడారం సమ్మక్క-సారలమ్మ క్షేత్రం, లక్నవరం సరస్సు, బొగత జలపాతం వంటి 11ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ పర్యాటకులకు మరింత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తోంది. ఈ క్రమంలో జాకారం గ్రామంలో ఉన్న చారిత్రక శివ ఆలయ అభివృద్ధి పనులు, దేవుని గుట్ట, లోకం చెరువులలో మౌలిక సదుపాయాలను కల్పించుట కొరకు ప్రణాళికలు రూపొందించుట జరుగుతుంది.

### సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ):
జిల్లాలో గిరిజన సంక్షేమం, ఆరోగ్యం, ఉపాధి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి విస్తృతంగా కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ట్రైకార్ ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 2491 మంది గిరిజన లబ్ధిదారులకు 27 కోట్ల 17 లక్షల లక్ష్యంతో వివిధ స్వయం ఉపాధి యూనిట్లను మంజూరు చేయనున్నాం. గిరి వికాసం పథకం కింద 525 మంది గిరిజన రైతులకు సౌర పంపుసెట్ల ద్వారా నీటిపారుదల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాం. శిక్షణ కేంద్రాల ద్వారా 2300 మంది గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందిస్తున్నాం. 2025-26 విద్యా సంవత్సరంలో గిరిజన సంక్షేమ విద్యాసంస్థల్లో 16 కోట్ల 70 లక్షల తో 18 పనులు, మరమ్మతుల కింద 8 కోట్ల 71లక్షలతో 43 పనులు మంజూరు చేయగా పనులు పురోగతిలో ఉన్నాయి.

### పురపాలక సంఘం :
ములుగు మున్సిపాలిటీ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నాం. సుమారు 15 కోట్ల నిధులతో డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, సీసీ రోడ్లు, కల్వర్టుల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపట్టబడుతున్నాయి. ఇంటింటి చెత్త సేకరణ, రోడ్ల పరిశుభ్రత, ఘన వ్యర్థాల నిర్వహణ కోసం ఆదునిక మున్సిపల్ శానిటేషన్ వాహనాల కొనుగోలుకు ఒక కోటి 25లక్షల నిధులను మంజూరు చేశాం. మెప్మా ఆధ్వర్యంలో బ్యాంకు లింకేజీ కింద 48 మహిళా సంఘాలకు 4 కోట్ల 45 లక్షల రుణాలు అందించగా మహిళలు స్వయం ఉపాది అవకాశాలను సృష్టించుకొని కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నారు.

### అటవీ శాఖ :
పర్యావరణ సమతుల్యత పాటించడానికి, భూతాపాన్ని తగ్గించడానికి ప్రభుత్వం వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించింది. జిల్లాలో ఈ సంవత్సరం వనమహోత్సవం కార్యక్రమం క్రింద ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మొత్తం 23 లక్షల 64 వేల మొక్కలు నాటి వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాం. అడవి సంరక్షణలో భాగంగా జిల్లాలో అటవీ పరిరక్షణ చర్యలు చేపడుతూ, అటవీ అగ్నిప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, ఎకో-టూరిజం అభివృద్ధి వంటి కార్యక్రమాలను అటవీ శాఖ సమర్థవంతంగా అమలు చేస్తోంది.

### పోలీస్ శాఖ :
జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత, మహిళలు-చిన్నారుల రక్షణ, యువతకు ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా పోలీస్ శాఖ విస్తృత కార్యక్రమాలు చేపడుతోంది. జిల్లాలో శాంతియుత వాతావరణాన్ని కొనసాగిస్తూ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. పోలీస్ ఉద్యోగాల సాధనకు 173 మంది అభ్యర్థులకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్, వసతి కల్పిస్తున్నాం. 'ఆపరేషన్ ముస్కాన్-2026' ద్వారా 138 మంది చిన్నారులను రక్షించి, బాల కార్మికులు, తప్పిపోయిన, ఆశ్రయం లేని చిన్నారులకు రక్షణ, పునరావాసం కల్పించాం. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలతో మమేకమై సేవలందిస్తూ, ములుగు జిల్లాను మరింత సురక్షితమైన జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోంది.
జిల్లాలోని వివిధ శాఖల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్నాం. నిరంతరంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లడంతో పాటు వాటి విజయవంతానికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందిస్తున్న జిల్లా అధికారులందరికీ, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతలను కాపాడుతున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ సమాచారాన్ని నిరంతరం చేరవేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అభినందనలు. దేశ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా మీఅందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ ముగిస్తున్నాను.

//జై హింద్//
శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క
రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖామాత్యులు.

# మొండ్రాయిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మొండ్రాయి, నేటిధాత్రి:
మొండ్రాయి గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను ఘనంగా ఎగురవేశారు.
ఈ సందర్భంగా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసిన మహనీయుల సేవలను ఆయన స్మరించుకున్నారు. ప్రజలందరూ ఐక్యమత్యంతో మెలుగుతూ దేశభక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

### ప్రజాప్రతినిధులు, ప్రముఖుల భాగస్వామ్యం
ఈ వేడుకల్లో హైస్కూల్ హెడ్మాస్టర్ కె. విజయ, గ్రామ సర్పంచ్ గూడ స్వరూప, ఉప సర్పంచ్ గూడ విజయ్ కుమార్, ఎఐపిసి రాష్ట్ర నాయకులు గూడ రాజేందర్ రెడ్డి, వి-గ్రూ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతల రమేష్ మాదిగ పాల్గొని మాట్లాడారు.
కార్యక్రమంలో గ్రామ సేవకులు పెల్లి పురుషోత్తం రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు పరికి యాకయ్య, ఎమ్మార్పీఎస్ మండల/గ్రామ అధ్యక్షులు వేల్పుల ప్రభాకర్, అంబేద్కర్ యువజన సంఘం ముఖ్య సలహాదారు వేల్పుల భద్రయ్య, ఉపాధ్యక్షులు పరికి మోహన్, మాజీ అధ్యక్షులు పరికి రాజు, వార్డు సభ్యులు ప్రశాంత్, పరికి నాగమణి, గూడా అనుష, నాయకులు పరికి ప్రతాప్, పరికి నరసయ్య, చేతల అంజయ్య, చంద్రమౌళి, దయాకర్, వేల్పుల బాబు, వేల్పుల ప్రణీత్, ప్రదీప్, సుశాంత్, చిన్నబాబుతో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్స వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్



వర్ధన్నపేట, నేటిధాత్రి:
వర్ధన్నపేట నియోజకవర్గంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐనవోలు మండలంలోని క్యాంప్ కార్యాలయం, వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంతో పాటు 43వ డివిజన్ పరిధిలోని నాయుడు పెట్రోల్ పంప్, రహెమత్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసిన అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకున్నారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని, దేశ పురోగతి కోసం తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

వరంగల్, నేటిధాత్రి:
వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ (డీసీసీ) కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఉత్సాహభరితంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

### సమానత్వం, ప్రజాస్వామ్య సిద్ధాంతాలే లక్ష్యం
ఈ సందర్భంగా మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారు కలలుగన్న సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కాంగ్రెస్ శ్రేణులు ప్రజలతో కలిసి పనిచేయాలని సూచించారు. ఈ వేడుకల్లో పార్టీ నాయకులు మహబూబ్ పాషా, శ్రీపాద సతీష్ మరియు జిల్లా, మండల, డివిజన్ స్థాయి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు విశేషంగా పాల్గొన్నారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999